302405

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd: No. H: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 168

విజయవాడ, శనివారం 17-9-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

ప్రముఖ సాహిత్య మాసపత్రిక
భారతి
చదవండి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు. పై.
సాలు చందా	19—25
అర్ధ సంవత్సర చందా	9—62
3 నెలలు చందా	4—80

భారతి (సారస్వత మాసపత్రిక)

సాలు చందా	12—00
అర్ధ సంవత్సర చందా	6—00
విడిప్రతి	1—00

నాలుగవ ప్రణాళికలో మద్రాసు-విశాఖ రైలుమార్గం విద్యుద్దీకరణ

రైల్వేబోర్డుఅధ్యక్షుడుకృపాల్ సింగ్ వెల్లడి:ప్రాధాన్యక్రమాన్ని బట్టిఅమలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) మద్రాసు, సెప్టెంబర్ 16:

మద్రాసు-విశాఖపట్నం, మద్రాసు-అర్కోణం, మార్గాలతో సహా మొత్తం అయిదు రైలు మార్గాలను నాల్గవ ప్రణాళికలో విద్యుద్దీకరణ పథకాల క్రింద చేర్చబడినవని ఇవి ప్రాధాన్యాన్ని బట్టి అమలు జరుగగలవని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ కృపాల్ సింగ్ నేడిక్కడి చెప్పారు.

నేడిక్కడి రైల్వేకేంద్ర కార్యాలయంలో శ్రీ సింగ్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, నాల్గవ ప్రణాళికాంతానికి స్టీమ్ ఇంజన్ల ఉత్పత్తిని నిలిపివేయనున్నట్లు తెలియజేశారు.

క్రమంగా అవకాశాలను బట్టి రైళ్ళ వేళలను మార్పు చేసినప్పుడల్లా ఒకటి రెండు రైళ్ళకు డీసెల్ ఇంజన్లను ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు.

వాణాపిలో డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి ప్రారంభమైందని, మీటర్‌గేజిలో డీసెల్ ఇంజన్లను ప్రారంభించడంచినట్లు శ్రీ కృపాల్‌సింగ్ తెలియజేశారు.

డీసెల్‌ఇంజన్ల ఉత్పత్తిలో దేశీయ వస్తువులవాడుక క్రమంగా వృద్ధి అవుతుందని, అవి నాల్గవ ప్రణాళికాంతానికి 75 శాతం ఉండవచ్చునని ఆయన అన్నారు.

అక్టోబరు రెండవతేదీనుండి హవుర—అమృతసర్, బొంబాయి—ఢిల్లీలమధ్య ఫ్రంటియర్‌మెయిల్ రైలును డీసెల్ ఇంజన్లతో నడుపుతున్నట్లు తెలియజేశారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల రైల్వేలకు సంబంధించినంతవరకు కొంత మేలు జరిగిందని చిన్నమతులకు సత్యాన్నాయాల అన్వేషణ ప్రారంభమైనదని రైల్వేబోర్డు అధ్యక్షుడు చెప్పారు.

కొత్తరైల్వే మార్గాలకు రు. 161 కోట్లు కేటాయింపు

నాల్గవప్రణాళికలో కొత్త రైల్వేమార్గాలకు 161 కోట్ల రూపాయలు కేటాయించబడినవని, వీటినుండి 102 కోట్ల రూపాయలు మూడవప్రణాళికలో ప్రారంభమై అసంపూర్తిగా వున్న పథకాలకు ఖర్చు చేస్తారని , పాతి 59 కోట్లు మాత్రం కొత్త మార్గాలకు మిగులుతుందని ఆయనచెప్పారు.

ఈ మొత్తంలో 600 కిలోమీటర్లకు మించి నూతన మార్గాల నిర్మాణానికి పాధ్యపడదని అందువలన ప్రాధాన్య క్రమంలో నిర్మించవలసివస్తుంటని రైల్వేబోర్డు అధ్యక్షుడు తెలిపారు.

రైల్వే పరికరాలు, పెట్టెలు మొదలైన వాటి ఎగుమతికి కృషి జరుగుతున్నట్లు బర్మారైల్వేలనుండి 29 కోచీలకు, తూర్పు ఆఫ్రికానుండి 650 వ్యాగన్లకు, హంగరీ నుండి 500 వ్యాగన్లకు ఆర్డర్లు వచ్చివున్నట్లు ఆయన చెప్పారు.

రైలుపట్టాల ఎగుమతి అవకాశాలను పరిశీలించుటకుగాను ఇటీలం ఒక బృందం ఆఫ్రికాదేశాలకు వెళ్ళి వచ్చినట్లు శ్రీ కృపాల్ సింగ్ తెలియజేశారు. రైల్వే లోలింగ్ స్టాక్ ఎగుమతి వ్యాపారసంస్థ ఒకటి ఏర్పడి,ఎగుమతుల ప్రోత్సాహానికి కృషి చేస్తున్నదని కూడా ఆయన అన్నారు.

రైల్వేలకు కేటాయింపు: ప్లానింగు కమిషన్ హామీ

నాల్గవప్రణాళికలో రైల్వేలకు 1522 కోట్ల రూపాయలు అవసరం కాగా, 1410 కోట్లమేరకు కేటాయించారని, అందుచేత పాటు జరిగింది. రైల్వేలపరిస్థితిని ప్రతి యేటా పరిశీలించి, 112 కోట్ల రూపాయలను రాకపోకల పెరుగుదలనుబట్టి సమకూర్చడం జరుగుతుందని ప్లానింగ్ కమిషన్ హామీ యిచ్చినట్లు శ్రీ కృపాల్ సింగ్ పేర్కొన్నారు.

గూడ్సుల ద్వారా గత యేడాదిలో 205 మిలియన్ల టన్నులు మేరకు రవాణా కాగా, నాల్గవ ప్రణాళికలో 308 మిలియన్ల టన్నుల వరకు రవాణాపెంచాలని నిర్ణయించబడిందని అంటే రవాణా పెరుగుదల రేటు 50 శాతం కాగలదని ఈ బృహత్తర పథకం విజయవంతం కావడం ఇతర రంగాలు కూడా అభివృద్ధి సాధించడం మీద ఆధారపడివుంటుందని ఆయన అన్నారు. డీసెల్ బ్రాడ్‌గేజి ఇంజన్ల ఉత్పత్తి ప్రస్తుతం నెలకు నాలుగుమాత్రమే కలదని ఈ ఉత్పత్తిని ఏడాదికి 150 వరకు పెంచాలని నిశ్చయించినట్లు అని ఆయన తెలిపారు.

స్టీమ్ ఇంజన్లు, వ్యాగన్లు, కోచీల విషయములో మన దేశంస్వయం సమృద్ధమైనదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

జంటనగరాలలో బియ్యం రేషను

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16 : జంటనగరాలలో పౌరులు, తమ బియ్యం రేషనులో తమకు కష్టం వచ్చినంత మేరకు సన్నబియ్యం తీసుకోవచ్చని, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియ చేస్తూన్నారు.

స్పానిష్ విమాన ప్రమాదం

ఒకని మృతి

మాడ్రిడ్, సెప్టెంబర్ 16—స్పానిష్ విమాన సంస్థ (స్పంటాక్స్)కు చెందిన డి.సి.—3 విమానం ఒకటి నేడు కానరీ దీవులకు దూరంగా సముద్రంలో కూలిపోయింది. అయితే ఆ విమానంలోని 24 మంది ప్రయాణికులలో 23 మంది చేపలు పట్టే బోటు ద్వారా రక్షింపబడినట్లు విమాన సంస్థ ప్రతినిధి ఇక్కడ చెప్పారు.

కామన్వెల్త్ ప్రధానుల సభ ముగింపు

లండన్, సెప్టెంబర్ 15 : కామన్వెల్త్ ప్రధానుల సమావేశం నేడు ఇక్కడ ముగిసింది. ఈ సమావేశం మొత్తం 10 రోజుల

రైతులకు ఆధునికపద్ధతులద్వారా ఉత్పత్తిఅధికంచేయాలి

రైతులకు ప్రధాని ఇందిర ఉద్బోధ

గోరఖ్‌పూర్, సెప్టెంబర్ 16:

దేశంలో నిరంతరంగా కొనసాగుతున్న ఆహారం లోటును రూపుమాపేందుకుగాను రైతులు వ్యవసాయంలో అధునాతన పద్ధతులను అవలంబించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఉద్బోధించారు.

ఇక్కడకు 35 మైళ్ల దూరంలో వున్న మహారాజ్ గంజ్‌లో జవహర్‌లాల్ నెహ్రూ మెమొరియల్ డిగ్రీ కళాశాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఒక బహిరంగ సభలో శ్రీమతి ఇందిరా గాంధి మాట్లాడుతూ, మనం అమలు జరిపిన మూడు పంచవర్ష ప్రణాళికలు ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో చాలావరకు లోపడ్డినవడంలో ఎలాంటి సందేహం లేదని, అయితే ఇంత స్వల్ప వ్యవధిలో దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని అన్నారు.

తాను ఈ ప్రాంతానికి లోగడ వచ్చినప్పటికంటే ఇప్పుడు ప్రజలు మంచి దుస్తులు వేసుకొనడం తాను గమనించానని, ఇదే ప్రణాళికల విషయాన్ని ఋజువు చేస్తుందని అన్నారు.

నాల్గవ ప్రణాళిక ఈ ప్రాంతంలో పరదేలు, దుర్భిక్షంవల్ల బాధలకు గురి అవుతున్న ప్రజల ఇక్కట్లను తొలగించగలదన్నారు.

ఈ ప్రాంతంలో దారిద్ర్య బాధ "అసాధారణమైనదని" ఈ ప్రాంతంలో దరిద్రంతో పోరాటానికి కొత్త పరిశ్రమలు, ముఖ్యంగా కుటీర పరిశ్రమలు నెలకొల్పవలసి వుందని ఆమె అన్నారు.

నాల్గవ ప్రణాళికలో నెలకొనే పరిశ్రమల వల్ల ప్రయోజనాన్ని పొందడానికి వీలుగా ప్రజలకు తగు సాంకేతిక సహాయం అందజేయడానికి కృషి చేయవలసి వుందని ఆమె చెప్పారు.

నీటి పారుదల సౌకర్యాల పెంపుదలకు, అధునాతన వ్యవసాయ పద్ధతుల అభివృద్ధికి కృషి జరగాలన్నారు.

విద్యాసౌకర్యాలవృద్ధికి ప్రభుత్వం కృషి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ: తాడేపల్లిగూడెంలో కళాశాల ప్రారంభం

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 16:

దేశంలో జనాభా అంతా, ఆడా, మగా తేడా లేకుండా సుశిక్షుతులైన విద్యావంతులు కావాలని, విద్యా సౌకర్యాలు బాగా పెంపొందాలని ఇందుకు ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడి వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం పెంటపాడు బేసిక్ ట్రయినింగ్ స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన మహాసభలో డి. ఆర్. గోయంకా ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ కళాశాలకు లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేయడం తన అదృష్టమని, ఈ కళాశాలస్థాపనకు కృషి చేసినగౌరవ మంత్రి శ్రీ టి. వి. రాఘవులుకు ఈ సందర్భంలో తమ కృతజ్ఞత తెలుపుతున్నామనిఅన్నారు. ఈ కళాశాలకు రెండు లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన శ్రీ డి.ఆర్.గోయంకా పేరును ఈ కళాశాలకు చేర్చామని ఆయన ఎంతో లక్ష ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకు వసూలైన సొమ్ము కాలేజీ వస్తు సరికరాలకు కూడా చాలదని కనుక ఈ ప్రాంతం వారు తగు ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు. దేశంలో ఆడ, మగా అంతా సశిక్షుతులైన విద్యావంతులు కావాలని, మన దేశం ఎక్కువ జనాభా కలిగి వుంది కనుక, ఈ విద్యా సౌకర్యాలు పెరిగి ఎక్కువ మంది సుశిక్షితులను తయారు చేసుకోవాలి అందరు ఉచితంగా విద్య పొంద గలగాలని ఆయన అన్నారు. ఇందుకు ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తోందని చెప్పారు.

విద్యార్థులకు ప్రభుత్వం తగువసతి సౌకర్యాలు కల్పిస్తోందని ఉన్నత ప్రమాణంకల విద్యను అభ్యసించ చేయుటకుగాను అధ్యాపకులని గౌరవించాలని అన్నారు. నేటి యువకులంతా వారి అభిరుచులను బట్టి ఒక్కొక్క అభివృద్ధి స్థానాన్ని ఆక్రమించుకోవాలని ఆయన చెప్పారు.

సంఘంలో మనం అందరం పార్టీలకు అతీతులమై నాల్గవ ప్రణాళిక, పథకాల ఆచరణలోకి తెచ్చుటకు సహకరించి, ప్రణాళికను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

"మీ అందరి సహకారం అభిస్తున్నందువల్లనే నేను మీ తరపున ఢిల్లీకి వెళ్లి మన సాధక బాధకాలను వివరిస్తున్నాను. మనం స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చుకోవాలి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మీరంతా తోడ్పడాలి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

నాటుబాంబు ప్రేలి ఒక వ్యక్తి మృతి

ఏలూరు సమీపంలో దుర్ఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16—ఏలూరు సమీపంలోని దర్భగూడెంలో సెప్టెంబరు 11 వ తేదీన, ఒక నాటుబాంబు ప్రేలి ఒక వ్యక్తి మరణించినట్లు, ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అలస్యంగా అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఒక స్త్రీ తీవ్రంగా గాయపడింది.

రాజీ అభ్యర్థిపై కామరాజ్‌తో చర్చలు

శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 16—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో పదకొండవ స్థానానికి రాజీ అభ్యర్థి విషయమై కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజుతో తాను మాట్లాడానని, ప్రస్తుత పరిస్థితిని గూర్చి కాంగ్రెస్ అధ్యక్షులు పత్రికా ప్రతినిధులకు విన్న వెప్పి వున్నారని, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శుక్రవారం లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి భవనంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శుక్రవారం మద్రాసునుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి వైఖరిలో మార్పు వస్తుందనైతే తప్ప రాజీ అవకాశమనీ, పోటీ వస్తుందని చెప్పారు.

310 మంది సభ్యులలో అనిశ్చయంగా వున్న 20 మంది సభ్యులపై ఫలితం ఆధారపడి వున్నదని, పోటీ జరిగితే తమ అభ్యర్థి నెగ్గే అవకాశం వున్నదని తమ విశ్వాసమని ఆయన అన్నారు.

ఆహార మంత్రి శ్రీ మోతం లాలుచంద్రారెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ సంజీవయ్య, శ్రీ సుబ్బారెడ్డి గార్డులో పాయంత్రం కలుసుకున్నారు.

ఉథాంట్ నిర్ణయం

సమితి వర్గాల సందోళన

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబర్ : 16

సెప్టెంబరు ఒకటవ తేదీన ప్రకటించినట్లు సమితి ప్రధాన కార్యదర్శిపదవికి రాజీనామా చేయడానికే ఉథాంట్ నిశ్చయించుకున్నారని నిన్న రాత్రి ధ్రువపడటంతో సమితిలోని దౌత్య ప్రతినిధులు, పరిశీలకులు ఆందోళన ప్రకటిస్తున్నారు.

ఉథాంట్ నిన్న రాత్రి చెప్పిన మాటలను ఆధారం చేసుకునే సమితి వర్గాలవారు ఆందోళన చెందటం లేదు. ఇంతకుముందు నుండే ఆయన తన భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి మూగనోము పహించటంవల్ల ఆయన వైఖరిలో మార్పు కనిపించకపోవడంవల్ల ఈ వర్గాలవారు ఆందోళన చెందుతున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి పదవికి కొత్త వ్యక్తిని అన్వేషించవలసిందిగా ఉథాంట్ స్పష్టంగా చెప్పడంవల్ల ఆయన నిర్ణయమేమిటో సులభంగానే గ్రహించవచ్చునని పరిశీలకులు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి వార్షిక సర్వోదయ సమ్మేళనము నవంబరు 17, 18, 19 తేదీలలో శ్రీశైలంలో నిర్వహించుటకు సంకల్పించారు ఆ మూడురోజులు శ్రీజయప్రకాశ్‌నారాయణ సమ్మేళనంలో పాల్గొంటారు.

హింసాచర్యలకు ప్రతిపక్షాల పథకం

రాష్ట్ర ముఖ్యమంత్రులను హెచ్చరిస్తూ దేశీయాంగ మంత్రి శ్రీ నందా లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

క్లిష్టంగా వున్న ఆహార పరిస్థితిని, అధిక ధరలను ఆధారం చేసుకొని, ఏదో ఒక సాకుతో హింసాపూరితమైన ప్రదర్శనలను ప్రజ్వరిల్లచేయటం కోసం, ప్రభుత్వాన్ని స్తంభింపజేసేందుకు, కొందరు రాజకీయ నాయకులు పథకం వేస్తున్నారని న్యూఢిల్లీకి వార్తలు అందాయి.

సార్వత్రిక ఎన్నికలకు ముందు అతివాద ఉపయోగించటానికి మెదీయుచుని ముఖ్య వాగ్దానాలు చిక్కులు కల్పించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండవలసిందని పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ పోలీసు శాఖలను హెచ్చరించారు.

కొన్ని వర్గాలవల్ల కలగబోవు ప్రమాదాన్ని తాము గుర్తించామని, చిక్కులుకల్పించే వారిపై చర్యలను గైకొనటానికి చట్టాలు, ఆయన చెప్పారు.

రైలుపట్టాల ఎగుమతి అవకాశాలను పరిశీలించుటకుగాను ఇటీలం ఒక బృందం ఆఫ్రికాదేశాలకు వెళ్ళి వచ్చినట్లు శ్రీ కృపాల్ సింగ్ తెలియజేశారు. రైల్వే లోలింగ్ స్టాక్ ఎగుమతి వ్యాపారసంస్థ ఒకటి ఏర్పడి,ఎగుమతుల ప్రోత్సాహానికి కృషి చేస్తున్నదని కూడా ఆయన అన్నారు.

29 నజరిగే ఎన్నికలో మునుపటి కన్నా ఎక్కువమెజారిటీరావచ్చు

ముఖ్యమంత్రి ప్రకటన: అభ్యర్థిని ఎన్నుకునే పద్ధతిపై బ్రహ్మానందరెడ్డి వివరణ

విజయవాడ, సెప్టెంబరు 16: రాబోవు ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితా నవంబరు 15 వ తేదీలోగా అఖిల భారత కాంగ్రెసు కార్యాలయానికి పంపబడుతుందని యీరోజు ఉదయం యిక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

అందుకు విలుగా యీ నెల 20 వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘ సమావేశం ఏర్పాటుచేయబడుతుందని, ధరఖాస్తులతో ఎంత డబ్బు కట్టవలసి అందులో ఎంతవాపసు చేయబడుతుందో, ధరఖాస్తులు దాఖలుచేసుకోటానికి గడువు మొదలగు విషయాలను చర్చించి నిర్ణయాలు చేయబోతాయన్నారు.

11 వ స్థానం ఎన్నిక, అనుకున్నట్లుగా గత నెలలో అయిపోయినట్లయితే యీపాటికి అభ్యర్థుల జాబితాలు జిల్లా కాంగ్రెసు కమిటీలకు పంపబడి ఉండేవన్నారు. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలకన్నా వెనుకబడిఉన్నా కొన్ని రాష్ట్రాలు యిప్పుడుచేస్తుండే ఆ ప్రయత్నాలు ప్రారంభం చేస్తున్నాయన్నారు.

మద్రాసు రాష్ట్రంలో ఎన్నికల సంఘ సమావేశం 21 వ ఏర్పాటు చేస్తున్నారు.

ఈ నెల 29 వ తేదీన ఎన్నికల సంఘం లోని 11 వ స్థానానికి జరుగబోయే ఎన్నికలో మొదటి ఎన్నికలో ఏ అభ్యర్థికి మూడింటిలో రెండువంతులు మెజారిటీ రాకపోతే మధ్యాహ్నం మళ్లీ రెండవసారి జరిగే ఎన్నికలు కేవలం మెజారిటి సాధించుకున్న అభ్యర్థే ఎన్నికైనట్లు ప్రకటించబడగలరని స్పష్టం చేశారు.

"పోయిన నెల 18 వ తేదీన జరిగిన సంయుక్త సమావేశంలో పాల్గొనలేని సభ్యులు సభ్యులుండి నిష్క్రమించటం మొదలగు సంఘటనలవల్ల మీ బలం యింకా ఏమైనా సంజాయిషీ కుందా?" అని పత్రికాప్రతినిధులు అడగ్గా 'అలాగే కనిపిస్తోంది'అని సమాధానం చెప్పారు.

"అంటే 178 మంది కన్నా యింకా ఎక్కువ వోట్లు మీకే లభించగలవంటారా?" అని అడగ్గా "కావచ్చు" అన్నారు.

"అయితే రెండు జాబితాలు ఏంటి ప్రమాదం తప్పిపోయినట్టే భావించవచ్చా?" అని అడగ్గా "అసలు రెండు జాబితాలకు అవసరం ఏముంది! ఎందుకు పంపాలి" అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి యీ ఉదయం యిక్కడికి హైదరాబాద్‌నుండి రైలులో వచ్చి అతిథి గృహంవద్ద కొంత విశ్రాంతి తీసుకొని తమను కలుసుకున్న ప్రముఖ కాంగ్రెసు నాయకులతో యిష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపి కారులో ఏలూరు వెళ్లారు. మధ్యాహ్నం అక్కడినుండి తాడేపల్లిగూడెంవెళ్లి అక్కడ రాత్రి మకాం చేస్తారు. రేపు ఉదయం రామచంద్రపురం వెళ్లి మధ్యాహ్నానికు రాజమహేంద్రవరం చేరుకుని సాయంత్రం రైలులో హైదరాబాద్‌వెళ్లి పోతారు.

ఇక్కడ రైల్వే స్టేషన్, అతిథి గృహంవద్ద అనేకమంది కాంగ్రెసునాయకులు కార్యకర్తలు స్వాగతం యిచ్చారు. శ్రీయుతులు బి. ఎస్. రాజు, కారాని వెంకటరత్నం, నేదూరి నాగేశ్వరరావు, రాయి వెంగళరెడ్డి,పేట బాలయ్య చెన్నుపాటి శేషగిరిరావు, ఉమామాలు శేషగిరిరావు బయన వీరరాఘవయ్య వి. రాఘవరావు, వెంకటరావు, పల్లాటి కేశవరావు, వి. కమలకుమారి, కాశీరావారావు, అప్పికట్ల జోసెఫ్ కె. సుబ్రహ్మణ్యం, ఎస్. శివరామకృష్ణయ్య మొదలగువారు స్వాగతం యిచ్చారు.

—:o:—

ప్రధాని రాకసందర్భంగా గోరఖ్‌పూర్‌లో 12 మంది అరెస్టు

గోరక్‌పూర్, సెప్టెంబర్ 16 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం ఇక్కడకు వచ్చి, తర్వాత హెలికాప్టర్‌లో మహారాజగంజ వెళ్లారు. అ

గోరక్‌పూర్ విమానాశ్రయంలో శ్రీమతి గాంధికి పెక్కుమంది స్వాగతం చెప్పారు. ఆమె వెంట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీ, ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠీ కలరు. శ్రీమతి గాంధి రాకకు ముందు నల్లజెండాల ప్రదర్శన జరుగ తలపెట్టిన 12 మంది సమాజవాది యువ జనసభ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు.

పెడ్యూల్డు కులాలకు వైద్యకళాశాలల్లో సీట్లు

రాష్ట్ర ప్రభుత్వ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16 పి. యు. సి., హెచ్. ఎస్. సి. సర్టిఫికేట్, ఇంటిలిజన్స్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలు ప్యాసయిన షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లను విడివిడిగా రిజర్వు చేయటం విషయమై మన రాష్ట్ర మంత్రివర్గం చర్చించి ఆ విధంగావిడివిడిగారిజర్వేషనులు1966—67 సంవత్సరానికే చేసి, ఈ సంవత్సరమే అమలు చేయవలసిన నిర్ణయించింది. ఈ కొత్త నిర్ణయం తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు రెంటికీ వర్తించనున్నవు.

ఉత్తరువులు జారీ అయిన మీదట, తెలంగాణా ప్రాంతం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అమోదం పొందటం జరుగుతుంది.

జనరల్ కుమారమంగళం మాస్కో రాక

మాస్కో, సెప్టెంబర్ 16 : భారత సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం సోవియట్ రష్యా మంత్రిత్వశాఖ ఆహ్వానంపై సోవియట్ సమాఖ్యకు వచ్చి నట్లు మనదేశం నేడిక్కడకు వచ్చారు.

ఆయన వెంట ఆయన పత్నియునీ, పెద్ద సంఖ్యలో సీనియర్ సైనికాధికారులు ఉన్నారు. వారికి విమానాశ్రయం వద్ద సోవియట్ సాయుధ దళాల ప్రధానాధికారి మార్షల్ మాలినోవస్కీ ఆత్మీయ స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌లోని ఇన్స్ట్రుమెంట్స్ డివిజన్‌లో హైదరాబాద్ హిందీ ప్రచారసభ రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేసినప్పటి పాటో. ఈ సభకు డాక్టర్ బి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

అప్పుకము

మావద్ద వచ్చిపయ్యం లవుడు పాలిష్ తవుడు సాదా పాలిష్ తవుడు అరుం లాంటి రోడ్డుకు అమ్మకమునకు ఉన్నవి. కొత్త పరుకు మిషనులు నేరులో. ఎస్. త్యాగరాజన్, నెం. 369 T.H. రోడ్డు, మద్రాసు—21. ఫోను : 51321.

పేరు మార్పు

ఆంధ్రప్రభుత్వము G.O. Pj 889 (General) & G.O. Ms. 1662 (Home) పంజాలు ఉత్తర్వులనుబట్టి కర్నూలుజిల్లా, ఆలూరు తా. చిప్పగిరిగ్రామం వ.కొ.కరెన్సు కుమార్డు వి. ఆంజనేయులు (26 సం. టీ.ఆర్) అను నేను నా పేరును కొత్తింటి ఆంజనేయ ప్రసాద్ అని మార్చు కొన్నానని ఇందుమూలముగా తెల్పడమైనది.

చయాల్ డీ లాక్జ్

మద్రాసులో మన్నప్పుడు సెంటరు చేయండి. 55, ఫాన్‌థియన్‌రోడ్, ఎగ్మూరు, మద్రాస్-8 ఫోను: 86922 తంతి: "Preeth" (ఎగ్మూరు రైల్వేస్టేషనువద్ద) * విశాలమైన గదులు-బాత్‌అటాచ్‌డ్-ఎప్పుడు వేడి-చన్నీళ్లు

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్రవారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు!		జిల్లా!
పిఠుగురాళ్ల	—	గుంటూరు
చివగంజాం	—	"
నెరుకుపల్లి	—	"

మేనేజరు: ఆంధ్రపత్రిక

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి

టెండరు

ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారికొరకు అక్కుర్లు బియ్యంతో వచ్చిన (ఒకసారి వాడబడిన) ఖాళీ గోనెసంచులు (74కిలోలు పట్టునవి) సుమారు 7,000 అమ్మకమునకు లభించును. ఈ క్రింది సంతకపుదారునిచే తేది 24—9—1966 సా. 5—00 గంటలలోగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులకు క్రింది సంతకపుదారునికి వ్రాయండి. ఎ కామేశ్వరరావు,

ఆఫీసర్—ఇన్—చార్జి,
విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్
విజయవాడ. తేది.15—5—66.

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ

ప్రకటన

తాడేపల్లిగూడెంలోని 5 వ వార్డులో శాంక్షను కాబడిన మున్సిపలు ఆయుర్వేద వైద్యశాలలో కాంపౌండరుగా పనిచేయుటకు యీ దిగువ అర్హతలు కలిగిన అభ్యర్థుల నుండి తి. 30—9—'66 తేదీ సాయంత్రం 4.30 వరకు దరఖాస్తులు తీసుకొనబడును. జీతము అమలులోవున్న స్కేళ్ల ప్రకారం యివ్వబడును

అర్హతలు : అభ్యర్థి ఆయుర్వేద సిన్సెస్ ఆఫ్ మెడిసిన్‌లో క్వాలిఫైడ్ కాంపౌండరు సర్టిఫికేట్టు పొంది, 8 వ తరగతివరకు చదివి వుండవలెను. వయస్సు 25 సం.ల్ లోపుగా వుండవలెను.

సి హెచ్. సత్యనారాయణసింగ్,
శక్రటరీ.

ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా

బెల్లావిస్టా, హైదరాబాద్-4

కాలేజీలోనికి అపరేటర్ ఉద్యోగమునకు దరఖాస్తులుకోరబడుచున్నవి. అభ్యర్థులకు ఇంగ్లీషులోమించినవిద్యార్హతము, ఆపరేషన్‌లో అనుభవము వుండవలయును. మెట్రిక్యులేట్ యెయుండి రోటా ప్రింట్‌వర్క్ తెలిసియున్నవారికి ప్రాధాన్యతకలదు. వయస్సు 35 సంవత్సరములకు మించరాదు. జీతమాస్కేలు : రు. 85—5—135 మరియు ఇంటి అద్దె అలౌవెన్సు, కరువుబత్తెము ఇవ్వబడును. కాలేజి నిబంధనల ననుసరించి ప్రావిడెంట్‌ఫండ్, ఇతర సౌకర్యములు పొందుటకు అర్హులు.

సర్టిఫికెట్ల కాపీలు వగైరాలతో దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి 1966 అక్టోబరు 1వ తేదీలోగా చేరునట్లు పంపవలయును.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై హాజరు కావలెను. ఒరిజినల్ సర్టిఫికేట్లను పరిశీలనార్థము దాఖలు చేయవలసియుండును. ఇదివరకే ఉద్యోగంలో నున్నవారు ఈ ఉద్యోగమునకు ఎన్నికైన, స్వల్పవ్యవధి నోటీసుతో సదరు ఉద్యోగమునకు రాజీనామాచేసి యుండు చేరుటకు సిద్ధముగా ఉండవలెను.

జి. గోపాలకృష్ణ నాయుడు,
తేది14—9—1966, రిజిస్ట్రార్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫ్యాక్టరీ యజమానులకు/నిర్వాహకులకు సూచన

1948 సం. ఫ్యాక్టరీల చట్టంలోని 6 (1) (డి) సెక్షన్ అనుసరించి, 1967 సంవత్సరానికి లైసెన్సుల పునరుద్ధరణకు దరఖాస్తులను 1966 అక్టోబరు 31వ తేదీకిముందుగానుపంపాలి. అందువల్ల (1) 2వ నెంబరు ఫారంలో పునరుద్ధరణ దరఖాస్తుల రెండు ప్రతులను పంపాలి. (2) తగిన పునరుద్ధరణ రుసుమును, "XXXII" ఇతరములు—సాంఘిక, అభివృద్ధి సంస్థలు, కార్మిక—ఉపాధి 1948 పసం. ఫ్యాక్టరీల చట్టం క్రింద వచ్చిన రుసుము.'' అనే సరి అయిన పద్దులో జమచేసి చలానా జత చేయాలని ఫ్యాక్టరీ యజమానులకు/నిర్వాహకులకు తెలియజేయబడుతున్నది.

పై తెల్పిన తేదీతర్వాత అందిన దరఖాస్తులపై లైసెన్సులు జారీచేయడానికి ముందు, 25 శాతం సర్చార్జీ విధించబడుతున్నది.

నమోదు చేయబడని, క్రమమైన లైసెన్సులు పొందని ఫ్యాక్టరీలను నడపడంనేరమని, నమోదు చేయబడని ఫ్యాక్టరీలను నడిపే నిర్వాహకులకు హెచ్చరిక చేయబడుతున్నది.

(సం) కె నరసింహరాజు,
ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరు, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

ఈతకోట పంచాయతీ - టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా, ఈతకోట పంచాయతీ ఏరియాలోనూ దిగువ సుదుపరించిన రోడ్డు పనులు చేయుటకు సీల్డు టెండర్లు రద్దుచేయబడినవి వారి అనుమతిపొందినవారిచేగాని, తి. 26—9—66తేది సాయంకాలం గం.4లోగా తీసుకొనబడును. ఆ సాయంకాలమే టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఈతకోట పంచాయతీకి వ్రాసి తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరింపబడవు.

పని పేరు	ఎస్టిమేటు సొమ్ము	కట్టవలసిన డిపాజిట్టు
1. దేవాలయం ప్రక్కనుంచి పెద్దచెర్వువర్కు మట్టిరోడ్డు చేయుట.	రు. 4,400/—	రు. 220/—
2. పంచాయతీలోని రాజుల వీధి, చివర గోరింకల కాల్వవరకు రోడ్డు పెంపు చేయుట.	2,000/—	100/—
3. పంచాయతీలోని హరిజనేటి డ్రయిను ప్రక్కనుంచి బంగళా పంపునరకు మట్టిరోడ్డు చేయుట.	5,000/—	250/—

గ్రామపంచాయతి, ఈతకోట. | యర్రంశెట్టి రామమూర్తి, సర్పంచి.

కర్నూలు సైకిల్ డీలర్సు

డన్‌లప్ సైకిలు టైర్లు, ట్యూబులకు హెచ్చు ధరలు చెల్లించవద్దు

డన్. 5 టైర్లు, ట్యూబుల ధరలు—పన్నులతో సహా

బేట్సు డన్‌లప్ సైకిలు టైరు	...	రు. 5-88
రోడ్ స్టారు టైరు	... ...	రు. 7-05
బేట్సు రిక్షా టైరు	... ...	రు. 8-40
బేట్సు డన్‌లప్ ట్యూబు	...	రు. 2-76

మీ మునిసిపల్ లేదా పంచాయతీబోర్డు సైకిలు లైసెన్సు రశీదులు, బిల్లులు చూపించి టెర్లు పొందవచ్చును.

— అథరైజ్‌డ్ డన్‌లప్ డీలర్లు, కర్నూలు —

1. ఓరియంటల్ సైకిల్ మార్టు, బస్‌స్టాండు కర్నూలు.
2. S. V. షరీఫ్ & సన్సు, కొత్తపేట, కర్నూలు.
3. హాజి కాశీం పాషాసేన & సన్సు, కర్నూలు.
4. మారుతీ సైకిలు మార్టు, కర్నూలు.
5. శ్రీనివాస సైకిలు మార్టు, పార్కు రోడ్డు, కర్నూలు.

రెడ్‌గార్డులకు చైనా నాయకుల హితవు

పెకింగ్, సెప్టెంబరు 16 : నేడు పెకింగ్‌లో జరిగిన రెడ్‌గార్డుల బహిరంగసభకు ముఖ్యులు హాజరైనారు. మావోసేటుంగ్‌తోబాటు చైనాలోని 15 మంది కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు ఈ సభకు హాజరైనారు. ఈ సభలో చైనా సాంస్కృతిక విప్లవాన్ని సమర్థించే నినాదాలు చేయబడినవి.

విదేశ పత్రికా విలేకరులు ఈ సభకు హాజరు కాబడానికి అనుమతించలేదు. రాజధానిలో జరిగిన సభ స్టేడియంలో ఇది పెద్దదని అక్కడివారు చెబుతున్నారు.

రెడ్‌గార్డులు తమ చర్యలను కొనసాగించినప్పటికీ, వ్యవసాయపు సమస్యలకూడా సహకరించాలని చైనా ప్రధాని చౌఎన్‌లై ఈ సభలో కోరినట్లు తెలుస్తున్నది.

రక్షణమంత్రి లిన్‌పియావో ఈ సభలో మాట్లాడుతూ, అధ్యక్షుడు మావోసేటుంగ్ బోధనకు కట్టుబడి ఉండడం ద్వారా ఉత్పత్తి మార్గాలను పరిరక్షించాలని చెప్పినట్లు తెలుస్తున్నది. అధ్యక్షుడు మావో మార్గదర్శకత్వం క్రింద రెడ్‌గార్డులు, కార్మికులు, వ్యవసాయదారులు పైనికంతోపాటుగా ఘటితమై విప్లవ శక్తులన్నింటినీ సమీకరించాలని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ ఉపన్యాసం సారాంశం, రెడ్‌గార్డులు తాము ప్రస్తుతం సాగిస్తున్న విధ్వంసక చర్యలను ఆపివేసి వ్యవసాయ పనులో సహకరించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడమని టోక్యో పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఉపన్యాసాలను జపాన్ జాతీయ వార్తా సంస్థ కూడా ప్రచురించింది.

—:o:—

ప్రపంచ భద్రతకు చైనా వల్ల ముప్పు

నిరోధానికి ఫిలిప్పీన్స్ అధ్యక్షుని త్రిసూత్ర పథకం

వాషింగ్టన్, సెప్టెంబరు 16 : ప్రపంచ భద్రతకు చైనావల్ల ముప్పు పెరుగుతున్నదనీ చైనాసుణజని చేయడానికిసమర్థమైన రక్షణ వ్యవస్థను రూపొందించాలని ఫిలిప్పీన్స్ అధ్యక్షులు ఫెర్డినాండ్ మార్కోస్ నిన్న యిక్కడ చెప్పారు.

అమెరికా పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, చైనా తూర్పు, దక్షిణ పార్శ్వాలను మూసివేసినట్లయితే, కమ్యూనిస్టులు శాంతిపథం పైనుకు మళ్లవచ్చునని ఆయన చెప్పారు.

ఆయన అమెరికాలో అధికారపూర్వకమైన మూడు రోజుల పర్యటనను మొదలు ప్రారంభించారు. ఆసియాలో సమిష్టి భద్రతకు ఆయన ఒక త్రిసూత్ర పథకాన్ని ప్రతిపాదించారు.

1. వియత్నాంలో గట్టిగా నిలబడి, కమ్యూనిస్టులను ఉభయ వియత్నాంలను విడదీసే 17 వ అక్షాంశరేఖ అవతలకు తరిమికొట్టాలి.

2. అప్పుడు ఆగ్నేయాసియా దేశాలు సమిష్టి భద్రతకు సమిష్టి చర్యలు గైకొనే పరిస్థితి ఏర్పడుతుంది.

3. ఆ తర్వాత అమెరికన్‌దళాలు జపాన్ ఒకినావా, తైవాన్, ఫిలిప్పీన్స్‌లోని స్థావరాలకు తిరిగి వచ్చేయవచ్చు.

అయితే చైనాలో సంప్రదింపులకు ఫిలిప్పీన్స్ వ్యతిరేకి కాదనీ, చైనా రాజకీయాలు మారాలని ఆసియాలోని ఏ దేశమూ కోరటంలేదని ఆయన స్పష్టం చేశారు.

'కామన్వెల్తుకు మంగళం తప్పింది'

విల్సన్ వ్యాఖ్య: సంస్థమనుగడ రొడీషియాలో ఘటనలపై ఆధారపడి వున్నదని ఒప్పుకోలు

లండను, సెప్టెంబరు 16 : ఈసారి జరిగిన కామన్వెల్తుసభ తుది సమావేశంలో మున్నెన్నటికంటే ఉద్రిక్తపరిస్థితి హెచ్చినదని, అయినప్పటికీ, ఈ సంస్థ బద్దలుకాక, తిరిగి బయట పడగలిగిందని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్నరాత్రి జరిపిన పత్రికాగోష్ఠిలో వ్యాఖ్యానించారు.

కామన్వెల్తుసభ ఈ సారి జరిగినట్లుగా ఇకముందు జరుగబోదని, దీన్ని పటిష్టం చేయగలమని, అయితే కామన్వెల్తు భవిష్యత్తు రొడీషియాలో సంభవించే ఘటనలపై ఆధారపడి వున్నదని ఆయన పేర్కొన్నారు.

మొన్న జరిగిన తుది సమావేశానికి ప్రధాని విల్సన్ అధ్యక్షతవహించారు. ఈసమావేశంలోనే విల్సన్, జాంబియా ప్రతినిధుల మధ్య వాగ్యుద్ధం జరిగింది.

విల్సన్ జాతివిద్వేషి అని జాంబియా విదేశాంగ మంత్రి ఆరోపించగా, దాన్ని విల్సన్ ఖండించారు.

ఈ ఆరోపణను విల్సన్, పత్రికా గోష్ఠిలో ప్రస్తావించి, మొన్న ఉదయం పది గంటలకు కామన్వెల్తు సమావేశంలో కూర్చున్నవారు ఈ సంస్థ ఇకపై మనగలుగుతుందన్న ఆశలు వదులుకున్నట్లే కనిపించారని అన్నారు.

బ్రిటన్ సూచించిన ప్రతిపాదనలకు స్మిత్ ప్రభుత్వం సమాధానాలు పంపడానికి గడువు నిర్ణయించలేదని, కాని ఈ యేడాది ముగిసేలోగా రొడీషియా సమస్యకు పరిష్కారాన్ని సాధించక తప్పదని విల్సన్ పేర్కొన్నారు.

పార్లమెంటు సమావేశం : ఎడ్వర్డ్ హీత్ అభ్యర్థన

కామన్వెల్తు ప్రధానుల ప్రకటన మేరకు రొడీషియా సమస్యపై చర్చించేందుకుగాను పార్లమెంటును వెంటనే సమావేశపరచాలని బ్రిటిషు పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు ఎడ్వర్డ్ హీత్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ హీత్, ప్రధాని విల్సన్‌ను నిన్న కలుసుకుని సంభాషించిన తర్వాత పై విధంగా ప్రకటించబడింది.

హీత్ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరిస్తే పార్లమెంటు వచ్చేవారంలో రెండు రోజులపాటు సమావేశం జరుపుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రొడీషియా సమస్యపై బ్రిటన్ ప్రతిపాదనలను శాలిస్బరీలోని గవర్నర్ సర్ హంఫ్రీ గిబ్స్‌కు నిశితీకరించేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలన్న విల్సన్ ప్రతిపాదనను పరిశీలించడానికి మంత్రివర్గం నేడు సమావేశమవుతున్నది. ఈ ప్రతినిధివర్గానికి కామన్వెల్తు సంబంధాలశాఖ మంత్రి హెర్బర్ట్ బవుడెన్ నాయకత్వం వహిస్తారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గానికి, స్మిత్ ప్రభుత్వానికి మధ్య ముఖా ముఖి చర్చలు జరిగే అవకాశం లేకపోలేదని కూడా పరిశీలకులు భావిస్తున్నారు.

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడి విరమణ : స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమాన దాడిని పూర్తిగాను, నిర్నిబంధంగాను నిలిపివేసిన పక్షంలో ఈ సమస్యతో సంబంధంగల దేశాలు సంప్రతింపులు ప్రారంభించేందుకు మార్గాన్ని అన్వేషించవచ్చునని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ కామన్వెల్తు సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితిపై ప్రసంగిస్తూ వక్కాణించారు.

ఈ చర్యవల్ల ఉత్తర వియత్నామ్, తన పారుగునగల కమ్యూనిస్టు చైనాపై ఆధారపడే పరిస్థితి తొలగిపోగలదని ఆయన చెప్పారు.

వియత్నామ్‌పై అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం అధ్యక్షహోదాలో భారత్, వియత్నామ్ సమస్యపై హనోయ్‌తో సహా పెక్కుదేశాలతో చర్చించినదని వియత్నామ్‌లో పరిస్థితి అదుపులోకి తేబడి, శాంతియుత పరిస్థితులు ఏర్పడేవరకు, పూర్తిపుణ్ణి చైనాలోని అన్నిదేశాలు ప్రమాదం కలదనీ ఆయన హెచ్చరించారు.

వియత్నామ్‌లో శాంతి పునరుద్ధరణకు గత జూలై ఏడునాడేదిన ప్రధాని ఇందిరాగాంధి చేసిన ప్రతిపాదనను ప్రస్తావించి ఇది వియత్నామ్ సమస్యపై భారత ప్రభుత్వం చేసిన 'తుది ప్రతిపాదనలు కావని' సమస్యతో సంబంధంగల దేశాలవారికి ఆమోదయోగ్యమైన ఏ ప్రతిపాదనకైనా భారత్‌కు సమ్మతేనని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు.

శాంతి ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం

నీరాయుదీకరణ ప్రధాన్యాన్ని వక్కాణిస్తూ, భారత్ అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు మాత్రమే అభివృద్ధి చేసుకుంటుందని, అణ్వస్త్రాలను నిర్మించబోదని హామీఇచ్చారు.

పోర్చుగీసు వలస విధానాన్ని ఆరికట్టేందుకు బలవత్తర చర్యలను నిరోధించేందుకు బ్రిటన్ తదితర కామన్వెల్తు దేశాలు సమైక్యంగా కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫ్రెంచి ప్రస్తావించి, భారత్ ఉత్తర సరిహద్దులలో ప్రస్తుత పరిస్థితి ఉన్నప్పటికీ పరిస్థితి అధ్వాన్న ప్రాదేశిక సమగ్రతల విషయంలో భారతప్రభుత్వం సదా జాగరూకత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

'చైనా పట్ల మాకు ఎటువంటి భ్రమలు లేవు'

కమ్యూనిస్టు చైనా ఒక్క రాత్రిలో తన వైఖరి మార్చుకుంటుందన్న భ్రమ భారత ప్రభుత్వానికి లేదని అయినప్పటికీ దాని వైఖరి మారేటట్లు తమ ప్రయత్నం కొనసాగుతుందని, ఈ కారణంగానే కమ్యూనిస్టు చైనాకు సమితిలో స్థానము వ్వాలని భారత్ ఒత్తిడి చేస్తున్నదని ఆయన తెలిపారు.

సారిశుద్ధ్య నేరాలకు హోటల్ యజమానులకు జరిమానాలు

రాజధానిలో సంచార న్యాయస్థానం చర్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16: మునిసిపల్ సంచార న్యాయస్థానం వారు గతవారం ఆసిస్టెంటు హెల్తు ఆఫీసరు, మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో కలసి చంచల్‌గూడ సంతాదాబాద్ ప్రాంతాల్లో పర్యటించి లైసెన్సు లేకుండా వ్యాపారం చేసే వారిని, పారిశుద్ధ్య నియమాలను ఉల్లంఘించిన హోటల్ యజమానులను పట్టుకొని విచారణ జరిపారు.

కోర్టు ఇనస్పెక్టరు మొత్తం 37గురు నేరస్థులను ప్రాసిక్యూట్ చేశారు.

10 మంది హోటల్ యజమానులకు రు 3 నుంచి రు 60 వరకు పారిశుద్ధ్య నియమ ఉల్లంఘన నేరాలకు జరిమానాలు విధించారు.

27 మంది వ్యాపారస్థులను, లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు ఒక రూపాయి నుంచి, రు 384 దాకా జరిమానాలు విధించారు.

ప్రతిపక్షాలు తలపెట్టిన విదర్భ బంద్ విఫలం

నాగపూర్ సెప్టెంబరు 16 : విదర్భధరల పెరుగుదల వ్యతిరేక సంఘం, తుదా భ్యతిరేక సంఘం విజ్ఞప్తి చేసిన "విదర్భ బంద్" విఫలమైనదని, మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ నరేంద్ర టిడ్కె నేటి మధ్యాహ్నం పత్రికా విలేఖరులతో చెప్పారు.

నాగపూర్‌లోని రెండు జవుళిపిల్లలలోనూ పనిచేసే కార్మికులలో దాదాపు 63 శాతమంది నేడు పనికి హాజరైనారని ఆయన తెలిపారు.

నాగపూర్ ప్రాంతంలోని యితర పరిశ్రమల కార్మికులు కూడా 85 శాతంమేరకు హాజరైనారని ఆయన చెప్పారు.

వివిధ పరిశ్రమలలోనూ 80 శాతం కార్మికులు పనులకు వెళ్లలేదని విదర్భ జవుళికార్మికుల సమాఖ్య ప్రకటించింది.

నగరంలోని మహాల్ ప్రాంతంలో లాళ్లు రుపస్తవంటి సంఘటనలు జరిగినవనీ, మిగతా చోట్ల ప్రశాంతంగానే వున్నదనీ, పోలీసు అధికారులు చెప్పారు.

వామపక్షాలకు చెందిన కార్మికులు, నగరంలోని వివిధ ప్రాంతాలలో నిరాదాలు చేస్తూ పూరేగింపులు జరిపారు. దుకాణాలు మూసివేయవలసిందని దుకాణదారులను కోరారు.

నగరం సుధ్యలోవున్న బంగారం మార్కెట్, ప్రత్తిమార్కెట్ కూడా మూత పడ్డాయి.

కమ్యూనిస్టుపార్టీ, దానికి సంబంధించిన కార్మిక సంఘాలు, హిందూమహాసభ స్థానిక శాఖ బంద్‌ను సమర్థించాయి. కాంగ్రెస్, రిపబ్లికన్‌పార్టీ, జనసంఘం, విద్యార్థి కాంగ్రెస్ నాగపూర్‌శాఖ దీనిని వ్యతిరేకించాయి.

విద్యాసంస్థలు, తదితర అత్యవసర సర్వీసులు మామూలుగా పనిచేస్తున్నాయి.

"నాపై ఆరోపణలు నిరాధారం"

ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

లఖనవూ, సెప్టెంబర్ 16 : ఇటీవల పార్లమెంటులోను, బయట కొందరు ప్రముఖ వ్యక్తులు తనపై నిరాధారమైన ఆరోపణలు చేసినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నడిక్కడ పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ ఆరోపణలను ఖండిస్తూ నేషనల్ హెరాల్డ్‌లోఅప్పు మరి సంస్థలోనూ తనకు వాటాలు లేవని చెప్పారు. నేషనల్ హెరాల్డ్‌లో వాటాదైనా తన తండ్రి స్వర్గీయ నెహ్రూనుంచి సంక్రమించినదని ఆమె చెప్పారు.

ఒక పత్రికనిపట్టడంనుంచి ఖరీదైన కోటులను స్వీకరించినట్లు వచ్చిన ఆరోపణలను కూడా ఆమె ప్రస్తావిస్తూ, తనతండ్రి దగ్గర నుంచి, తాతగారిదగ్గరనుంచి స్వీకరించినవనీ తాను ఖరీదైన బహుమతి ఏదీ స్వీకరించలేదని తెలిపారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఖర్చు తగ్గింపు

భారత్ రష్యాల ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : బొకారో ఉక్కుఫ్యాక్టరీ ఖర్చును, సమయానికి తయారీలో దుర్గాపూర్ అండ్‌కో వాటాను తగ్గించటానికి భారత్, సోవియట్ యూనియన్ల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

ప్రాజెక్టు మొదటి దశలో 15 కోట్ల మేరకు ఖర్చును తగ్గించటానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది. నూరుకోట్ల మేరకు ఖర్చును తగ్గించాలని దుర్గాపూర్‌అండ్‌కో సూచించింది. ప్రాజెక్టును సవివరంగా అమలు చేసేటప్పుడు ఖర్చును మరింత తగ్గించే అవకాశాలను సోవియట్ పరిశీలిస్తుంది.

ప్రాజెక్టు ప్రథమదశకు మొత్తం 626 కోట్ల రూపాయలు అవసరంకాగా, అందులో దుర్గాపూర్‌కంటెనీవాటా 85 కోట్లు ఉంటుందని విశ్వసించబడుతున్నది.

ప్రాజెక్టు అమలుపై ఈ నెలాఖరులోగాని వచ్చేనెల ప్రారంభంలోగాని లాంచనప్రాయంగా ఒప్పందంపై సంతకాలు జరుగవచ్చు.

5 గురు గజదొంగల అరెస్ట్

కలకత్తా, సెప్టెంబరు 16 : రైల్వే సామగ్రిని దొంగిలించడంలో పేరుబడ్డ అయిదుగురు దొంగలను ఖర్గపూర్‌లోని ఆగ్నేయ రైల్వే రక్షకదళంవారు అరెస్టు చేశారు.

ఈనెల 10, 11 తేదీలలో భగవాన్‌పూర్' దారియాపర గ్రామాలలో వీరు దాడులు జరిపి, నేరస్తులను పట్టుకున్నారు. గోకుల్‌పూర్—ఖర్గపూర్ సెక్షన్‌లో యీమధ్య దొంగతనాలు ఎక్కువ అయ్యాయి. బంకురాలోని రైల్వే పోలీస్ అధికారులతోకలిసి యీ దాడులు జరిపారు.

కొంతమంది దొంగలు కొన్ని బస్తాలను ఎత్తుకుని పోతూంటడాన్ని అధికారులు గమనించి, వెంటాడగా, ఆ బస్తాలను దొంగలు వదలి పారిపోయారు. ఖర్గపూర్‌లోని ప్రత్యేక స్టోర్స్ నుంచి దొంగిలించబడిన 25 బస్తాలను పోలీసులు స్వాధీనం చేసికొన్నారు. వీటిలో సుమారు. 5 వేల ఖరీదుచేసే బోల్టులు, నట్‌లు, వాషర్లు ఉన్నాయి.

భవన నిర్మాణపు ఖర్చు తగ్గింపుకు మార్గాలు

పరిశీలన జరపాలని హైదరాబాద్ గోష్ఠిలో రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్16: నిర్మాణపు ఖర్చుతగ్గించేదృష్ట్యాతో భవననిర్మాణపరిశ్రమను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై నేడు సూచించారు.

రాష్ట్ర, జాతీయ ఉత్పాదక మండలులు, జాతీయ భవన నిర్మాణ సంస్థ సంయుక్తాధ్వర్యాన భవన నిర్మాణ పరిశ్రమలపై ఏర్పాటైన జాతీయ గోష్ఠికి హైదరాబాద్‌లోని ఇంజనీర్స్ ఆడిటోరియంలో శ్రీ తానుపిళ్లై ప్రారంభోత్సవం చేస్తూ, నాల్గవ పంచవర్ష ప్రణాళికలో భవన నిర్మాణాలకోసమే 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని, ఈ భవన నిర్మాణాన్ని గురించి జరిపే పరిశోధన నిర్మాణ వ్యయాన్ని, సమయాన్ని తగ్గించేందుకు తోడ్పడాలని అన్నారు.

భవన నిర్మాణంలో సాంకేతికతలకు స్వస్తి చెప్పి, అభివృద్ధి చెందిన దేశాలలో నేడు మరింత శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని ఆయన సూచించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఉత్పాదక మండలి అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మాట్లాడుతూ, ఇంజనీర్లు తప్పు విడిచి, భవన నిర్మాణ పరిశ్రమలో వున్న మిగతా వర్గాలు క్రమబద్ధమైనవని కానని, భవన, నిర్మాణపరిశ్రమ కూడా క్రమ మార్గంలో నిర్వహించబడడంలేదని ఈ విషయాన్ని పరిశీలించాలన్నారు.

జాతీయ భవనాల సంస్థను చెందిన శ్రీ ఎం. ఎ. పఠీజ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర ఉత్పాదక మండలి ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎల్. ఖండారి వందన సమర్పణ చేశారు.

—:o:—

రాజాజీ ఆరోగ్యానికై శ్రీకాళహస్తిలో పూజలు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 16—శ్రీ రాజగోపాలాచారి త్వరగా కోలుకోవాలని కోరుతూ, నిన్న ఇక్కడి కోటేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, పూజ చేశారు.

ఈ పూజలను స్వతంత్ర పార్టీ జరిపింది. రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న, స్వతంత్ర పార్టీ మహిళా ఆప్తాన సంఘాధ్యక్షుడు శ్రీ సిమ్మా జగన్నాథం ఈ పూజలు చేశారు.

బొకారో ఫ్యాక్టరీ ఖర్చు తగ్గింపు

భారత్ రష్యాల ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : బొకారో ఉక్కుఫ్యాక్టరీ ఖర్చును, సమయానికి తయారీలో దుర్గాపూర్ అండ్‌కో వాటాను తగ్గించటానికి భారత్, సోవియట్ యూనియన్ల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

ప్రాజెక్టు మొదటి దశలో 15 కోట్ల మేరకు ఖర్చును తగ్గించటానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది. నూరుకోట్ల మేరకు ఖర్చును తగ్గించాలని దుర్గాపూర్‌అండ్‌కో సూచించింది. ప్రాజెక్టును సవివరంగా అమలు చేసేటప్పుడు ఖర్చును మరింత తగ్గించే అవకాశాలను సోవియట్ పరిశీలిస్తుంది.

ప్రాజెక్టు ప్రథమదశకు మొత్తం 626 కోట్ల రూపాయలు అవసరంకాగా, అందులో దుర్గాపూర్‌కంటెనీవాటా 85 కోట్లు ఉంటుందని విశ్వసించబడుతున్నది.

ప్రాజెక్టు అమలుపై ఈ నెలాఖరులోగాని వచ్చేనెల ప్రారంభంలోగాని లాంచనప్రాయంగా ఒప్పందంపై సంతకాలు జరుగవచ్చు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం; సెప్టెంబరు 18

హైదరాబాద్ — ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 సంగీతశిక్షణ 7.45 సుగమసంగీత్8.30 సంగీతామృతం.

మ. 12.30 బచ్చాంకేయి 1.00 రంగవల్లి 1.40 చిత్రపద్సే 2.00 లలిత సంగీతం 2.20 బాలవినోదం 3.00 "దివ్య జ్యోతి".

సా. 5.35 విజయవాడ

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబరు 16 కె.జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. వనుపు	120 128
5. కందులు	80—85
6. ఎర్రకందులు (విన్నవి)	70—78
7. పెసలు	98—102
8. మినుములు	108—112
9. లంకలు	
10. శనగలు	150—155
11. ఉలవలు	72—75
12. బెల్లము	62—80
13. మిర్చి	585—615
14. చింతపండు	130—170
15. ఉల్లిగడ్డ	44—48
16. గోధుమలు	140—145
17. ఎర్ర గోధుమలు	100—115
18. నుక్క గోధుమలు	130—135
19. కుసుమలు	120—125
20. నువ్వులు	220—250
21. ఇలాతి నలుకు చిన్నది.	180—193
22. ఇలాతివలకు పెద్దది	250—260
23. ఆముదాలు	128—130
24. వత్తి గింజలు	75—80
25. మంచిమొనె	45.50 48
26. పెద్ద కందిపప్పు	117—119
27. చిన్న కంది పప్పు	106—110
28. మినప్పప్పు	137—140
29. పెసరపప్పు	130—133
30. శనగపప్పు	
31 పిరిశనగపప్పు	122—123
32 లంకపప్పు	
33. ఫనియాలు	190 250
34. ఇలాతికాయ	140—150

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్ సెప్టెంబర్ 16: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిటీ యాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ బెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 350—00
2. వెండి 10 గ్రాములు రు. 3—60

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ,16-9-66: విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 15 9-66 నాడు అందజేసిన ఉత్పత్తి దారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220 పౌండ్ల పౌనులు).

ధాన్యం

	75 కి.	100 కి
నంబర్లు :		
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	47.00
చిత్తూరు	—	—
అక్కుళ్లు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లి గూడెం	29.25	39.00
కాకినాడ	29.25	39.00
ఆముదాలవలస	—	—
నువ్వులు కృష్ణా, కాటాకలు:		
తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు :		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు :		
నెల్లూరు	—	—

మిల్లు బియ్యం

	100 కి.
నంబర్లు	
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కుళ్లు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	63.45
కాకినాడ	63.45
ఆముదాలవలస	—
నువ్వు కృష్ణ కాటాకలు :	
తాడేపల్లిగూడెం	69.73
నంబర్లు చిత్తూరు	—
నువ్వులు ఆముదాలవలస	—
మొలకొలుకులు: నెల్లూరు	—

వేరుశనగ

కాయలు విజయవాడ	147.82
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	—
పప్పు విజయవాడ	218.75
నంద్యాల	—
ఆదోని	214.00
విజయనగరం	—
మూసె విజయవాడ	461.9
నంద్యాల	—
ఆదోని	450.00
విజయనగరం	480.00

అపరాలు

కందులు: విజయవాడ	75.00
గుంటూరు	85.00
ఆముదాలవలస	-
పెసలు విజయవాడ	115 00
గుంటూరు	118.00
ఆముదాలవలస	—
విశాఖపట్నం	110 00
పెసలు: విజయవాడ	90 00
గుంటూరు	93.00
ఆముదాలవలస	—
విశాఖపట్నం	102.00
శనగలు : విజయవాడ	135.00

జొన్నలు

అనంతపురం	తెల్లవి :	—
నంద్యాల	పచ్చవి :	—

బెల్లం

హిందూపురం	మొదటిరకం	110.00
	మూడవరకం	93.00
చిత్తూరు :	రెండవ రకం	—
	మూడవరకం	65.00
తాడేపల్లిగూడెంలో :	మొదటిరకం	98.00
	రెండవరకం	90.00
ఆనకాపల్లిలో :	మొదటిరకం	85.00
	మూడవరకం	77.50

జీడిపప్పు

వేటపాలెం :	అమెరికన్‌రకం	1245.45
	దేశవాళి	1063.63
	బద్దలు	936.36
	ముక్కలు	822.74

మిర్చి

గుంటూరు:	జి. 2. ఒకటవరకం	560.00
	జి. రెండు 2వ రకం	550.00
	జి. 2. దర్ల రకం	—

నెయ్యి

	వల్లాడు	దేశవాళి
గుంటూరులో	760.00	770.00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి :
విజయవాడ :	340.00	375 00
రాజమండ్రి :	315.00	375.00
పాలకొల్లు :	270.00	340.00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	—
	కొమ్పూరు	—
	దుంపలు	—
కడపలో :	కొమ్ములు	115.00
	దుంపలు	98.00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	101.81
	రెండవరకం	96.45
	మూడవరకం	88.41
ఆముదాలవలసలో:	మొదటి రకం	—
	రెండవరకంనూడం	—
	వడవరకం	—

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 16 :

వెండి కిలోగ్రాం	రు. 371.00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3.75

బంగారం (14 కారెట్లు)

10 గ్రాములు	రు 84.00
1 గ్రాము	రు 9.00

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 430—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 170—00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు. 370—00

కొబ్బరినూనె

క్వీలన్ ఎం. ఎస్.	రు. 80—00
ఆరోప్	రు. 79—50
రాజా	రు. 79—50

వేరుశనగపిండి

72 కిలో బస్తా	రు. 45.00



భారతదేశానికి ఆస్ట్రేలియానుంచి 40 లక్షల పౌనుల మెటీవో ఉన్ని (మెత్తని ఉన్నిగల ఒకానొక గొర్రెజాతి ఉన్ని) సరఫరా నిమిత్తం ఈ నెల 9 వ తేదీన ఉభయదేశాలమధ్య ఒడంబడిక కుదిరింది. ఒడంబడికలో సంతకాలు అయిన తర్వాత భారత ప్రతినిధి, కేంద్ర ప్రభుత్వం ఆర్థికమంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారం సెక్రటరీ శ్రీ ఎన్. భూతలింగం, ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్. ఆర్థర్ టాంగ్ కరచాలనం చేస్తున్న ఫోటో.

పిల్లలు: చదువులు: పరీక్షలు

పాటియాలా, సెప్టెంబర్ 15 : పిల్లలలో విద్యా ప్రమాణాలకు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు సన్నిహిత సంబంధం ఉన్నట్లు సామాజిక శాస్త్రవేత్త ఒకరు జరిపిన పరిశోధన మూలంగా నిర్ధారణ అయింది.

పంజాబు విశ్వవిద్యాలయంలో సోషియాలజీ అధ్యాపకుడు శ్రీ సర్‌దార్‌సింగ్ ఈ సర్వే జరిపారు. పంజాబులో విశ్వవిద్యాలయ స్థాయిలో అధికులు పరీక్షలలో నెగ్గలేకపోతూ ఉండడానికి కారణం ఏమిటి ?— అన్న సమస్య ఆయన పరిశీలించారు. అప్పుడు తేలిన అంశం ఇది :

పాఠశాలల్లో బాగా చదువుకున్న సుశిక్షితులైన అధ్యాపకులు పనిచేస్తూ ఉన్నప్పటికీ పరీక్షలలో విద్యార్థులు నెగ్గడం అన్నది ఏ సాలుకు ఆ సాలుకు దిగజారిపోతూ ఉన్నది.

1948లో బి.ఏ. పరీక్షలో 70.3 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. 1962లో ఇదే క్లాసులో ఉత్తీర్ణుల శాతం 33.3గా ఉంది.

ఇంటర్‌మీడియట్ పరీక్షలలో 1948లో ఉత్తీర్ణుల శాతం49.2గా ఉన్నది. 1962లో 24 శాతానికి దిగజారిపోయింది.

సమాజం అవసరాలకు మించి ఉత్తీర్ణుల సంఖ్య అధికంగా ఉండరాదన్న ఒక అవగాహన మాత్రం ఒకటి పనిచేస్తూ ఉన్న కారణంగా పరీక్షలలో అధికులు తప్పడం జరుగుతున్నదని, అంతేకాక పరీక్షల పద్ధతి, సిలబస్‌ల పరిమాణంకూడా ఇందుకు ఒక కారణంగా కన్పిస్తున్నదని శ్రీ సింగ్ అంటున్నారు.

1947లో ఎం.ఏ. పట్టం పుచ్చుకోవాలంటే నాలుగు "ఎక్స్‌టర్నల్ పరీక్షలు" వ్రాస్తే సరిపోతూ ఉండేది. ఇప్పుడు అదే డిగ్రీ కొరకు ఎనిమిది పరీక్షలు "పాసు" కావలసి ఉంది అని తను వాదానికి ఆయన ఒక ఉపపత్తిని చూపించారు.

ఇప్పుడు కొనసాగించి ఉన్న ఈ పరిశీలన అధారంగా శ్రీ సింగ్ కొన్ని విషయాలను తేల్చి చెబుతున్నారు. పాలిరో (1) తల్లిదండ్రుల ఆర్థిక విశేషాలు ఎంత మిట్టంలో ఉంటే, వారి పిల్లల చదువుసంధ్యలుకూడా అంతే మట్టంలో ఉంటున్నాయి.

2. ఈ లక్షణం ముఖ్యంగా తక్కువ ఆదాయపు వర్గాలలో స్పష్టంగా గోచరిస్తుంది.

3. ఉన్నత వర్గాలలో ఈ ధనార్జనకు, చదువుసంధ్యకు ఎటువంటి సంబంధమూ కన్పించడంలేదు.

4. తలితండ్రులు బాగా చదువుకున్నవాళ్లు అయితే, వారి పిల్లలకుకూడా బాగా చదువు అబ్బుతోంది.

5. అయితే తండ్రికి, తల్లుల విద్యా గ్రంథాలలో తారతమ్యాలు ఉన్నట్లయితే ఆ తారతమ్యం పిల్లల విద్యమీద వ్యతిరేకంగా పనిచేస్తుంది.

6. విద్యా అర్జన విషయంలో ఆడపిల్లలు తల్లులచుట్టూ గా పెట్టుకుంటూ ఉంటారు. అప్పగార్లు ఉంటేవారు, అక్కగార్లు ఉంటే వారుకూడా వారికంటే చిన్నవారికి ఆదర్శం అవుతూ ఉంటారు.

7. తల్లిదండ్రులు వృద్ధులయితే, వారి పిల్లలకు అంత బాగా చదువు అబ్బడంలేదు. తల్లిదండ్రులు పడుచువారైనకాలంలో పిల్లలకు చదువు బాగా అబ్బుతున్నది.

8. మంచి సంప్రదాయం, వ్యవస్థ ఉన్న కుటుంబాలలో పిల్లలు చదువుల్లో రాణిస్తున్నారు. ఇల్లు అవ్యవస్థగా ఉన్నప్పుడు పిల్లల చదువు చెడుతున్నది.

—:o:—

ఎల్. ఐ. సి. డివిజనల్ కార్యాలయం తరలింపు

శ్రీ బి డి. పాండ్జ్ వివరణ

విజయవాడ, సెప్టెంబరు 15: జీవితభీమా కార్పొరేషన్ డివిజనల్ కార్యాలయం మచిలీపట్టణం నుండి తరలించాలనే వివాదంలో గుంటూరు పట్టణం పేరుకూడా సూచింపబడినట్లు నిన్న ఉదయం యిక్కడ రుర్బా భవనంలో జరిగినసభలో ఎల్. ఐ. సి. చేర్మన్ శ్రీ బి. డి. పాండే ప్రకటించారు. ఈ సందర్భంలో గుంటూరులోనుంచి భవనాలు ఉన్నాయని విస్తరణకు ఎంతో అవకాశం ఉన్నదని తనకు తెలుపబడిందని అందువల్ల తాను గుంటూరులో ఉన్న అవకాశాలు కూడా పరిశీలించ బోతున్నానని కూడా ఆయన ప్రకటించారు.

విజయవాడ లయన్సక్లబ్‌వారు శ్రీయుతులు బి. డి. పాండే జి. టాకూర్ (జోనల్ మేనేజరు), ఎం.రామారావు(డివిజనల్ మేనేజరు) గౌరవార్థం తేనీటివిందు చేశారు. విందు అనంతరం సభకు శ్రీ వి. ఎస్. డి. పి. పుల్లారావు అధ్యక్షతవహించారు.

శ్రీ హరినాథ్ ప్రార్థన పతాకసందన పాట్యాన్ని పఠించారు. శ్రీ హరిహరన్ ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

జీవితభీమా పట్టాదారుల పక్షాన శ్రీ కె. కృష్ణమూర్తి ఒక మెమొరాండం సమర్పించారు.

శ్రీ పాండే తమ ప్రసంగంలో రైల్వే సంస్థను మినహాయిస్తే దేశంలోకల్లా ప్రయివేటురంగంలోగాని, పబ్లిక్ రంగంలోగాని అతి పెద్ద సంస్థ అని 1100 కోట్ల రూపాయిలు ఆస్తులున్నాయని గత శతాబ్దంలో విపరీతంగా అభివృద్ధిచెందిందని వివరం చేశారు.

డివిజనల్ కార్యాలయం ప్రసక్తి వచ్చి మచిలీపట్టణం, విజయవాడ నిబంధనాలు అర్హతలు తమకు వివరింపబడ్డాయని యీ సందర్భంలో గుంటూరు పట్టణం విషయం కూడా సూచింపబడిందని తెలియజేశారు.

శ్రీ కె. సీతారామన్ ముఖ్య అతిథి ప్రసంగానికి సమాధానం చెప్పారు. శ్రీ ధర్మారావు వందనసమర్పణ చేశారు.

జిందాబాద్" అని ప్రజలు పెద్దపెట్టున నినాదాలు చేశారు.

ఉత్తరప్రదేశ్ రవాణామంత్రి శ్రీ పంజ పీర్‌కలుస్సే రాష్ట్రప్రభుత్వతరఫున ప్రధానికి స్వాగతమిచ్చారు. ప్రధానికి స్వాగతమివ్వడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కుమారాపాలు, నగర కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ గయాప్రసాద్‌లైస్వాగతకారుడా ఉన్నారు.

విమానాశ్రయంనుంచి ఆమె టాపులేని కారులో తమ పూర్వీకుల గృహమైన ఆనంద భవన్‌కు వెళ్లారు. దారి అంతా శోభాయమానంగా అలంకరించబడింది.

ప్రజా బాహుళ్యంతో సన్నిహిత సంబంధాలు

కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాని ఉద్బోధ: విభేదాలు ప్రమాదకరమని హెచ్చరిక

రాయ్‌బరేలి, సెప్టెంబరు 15 :

ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకుని, ప్రభుత్వానికీ వారికీ మధ్యవర్తిగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ప్రధాని ఇందిరాగాంధి నిన్న విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల ప్రధాన లక్ష్యం ప్రజల కష్టాలను తొలగించటం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏమి చేస్తున్నదీ వారికి తెలియజెప్పటమేనని శ్రీమతి ఇందిర అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, విభేదాలంటూ లేని కుటుంబాలు ఉండవని, అయితే వెలువలనుంచి సవాలు వస్తే అందరూ ఏకమవుతారనీ, ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులటమూ ప్రక్కన పెట్టాలనీ, విభేదాలవల్ల అపజయం సంప్రాప్తిస్తుందనీ ఆమె వివరించారు.

అత్యధిక మెజారిటీతో గెలుపొందితేతప్ప ప్రజలకై కృషిచేయటం కష్టమవుతుందని చెబుతూ, కాంగ్రెస్ కార్యక్రమం ప్రకారం దేశాన్ని పురోగమింపజేయటానికితోటుపాట్లను, విభేదాలను తొలగించుకోవాలని ఆమె ఉద్బోధించారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను వస్తావిస్తూ, ప్రతిపక్షాలు జాతి హితానికి నిరాశోపహతంగా ఉన్నవనీ, ప్రజల ముందుంచటానికి వారికి నిర్దిష్టమైన కార్యక్రమమేమీలేదనీ, శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రభుత్వంపై వారు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారనీ చెబుతూ, అలాంటి చర్యలు దేశానికి హానికరమని ఆమె హెచ్చరించారు.

కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాలవారిని ధైర్యంగా ఎదుర్కొనాలని చెబుతూ, అయితే వ్యక్తిగత లేదిగే ఇది సాధ్యంకాదని ఆమె పేర్కొన్నారు.

ఆ తర్వాత ఒకబహిరంగసభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానంతరము అతి స్వల్పకాలంలో అత్యధికమైన పురోగతి సాధించబడిందనీ, అయితే వ్యవసాయ కూలీలు, అల్పసంఖ్యాక వర్గాలు వెనుకబడిన ప్రజలు ఉద్యోగాలు లేక బాధపడుతున్నందున వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీమతి ఇందిర చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు దేశానికి అవమానకరం కాదని చెబుతూ, కాలక్రమేణా ఈ చర్య సత్ఫలితాలనివ్వగలదని ఆమె వివరించారు.

అలహాబాద్‌కు రాక

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పెరిగిన కాస్టరులో నిన్న బారెత్తినుంచి ఇక్కడకు వచ్చారు. ప్రధాని అయిన తర్వాత ఆమె ఇక్కడికి రావటం ఇదే ప్రథమం.

ఆమె హెలికాప్టర్‌క్రిందికి దిగుతూండగా "ఇందిరగాంధి జిందాబాద్", "కాంగ్రెస్

బంద్‌ల నిర్వహణ

సన్మానసభలో తిమ్మారెడ్డి హెచ్చరిక

విజయవాడ, సెప్టెంబర్ 15 : నేడు దేశంలో నిర్వహించ బడుతున్న బంద్‌లు కొన్ని రాజకీయ పార్టీలు సంకల్పిస్తున్నవిప్లవ చర్యల ఫలితాలే అని నిన్న సాయంకాలం సెంటు ఆంథోనీ కాన్వెంటులో జరిగినసన్మాన సభలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి హెచ్చరించారు.

ఈ బంద్‌ల నివారణకు ప్రభుత్వంకన్నా ప్రజలదే హెచ్చు బాధ్యత అని కూడా ఆయన హెచ్చరించారు. ఇందుకు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు దోహదం చేయాలి అనివిజ్ఞప్తి చేశారు.

సెంట్ ఆంథోని కాన్వెంటులో శ్రీయుతులు పి. తిమ్మారెడ్డికి మంత్రి టి. రాఘవులకు సన్మానం జరిగింది. శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డా. కె. ఎల్. రావు, పి. కె. టేట్వరరావు, జి. ఎస్. రాజు కూడా సభకు హాజరైనారు. పిల్లం స్వాగతగీతం అయింతరువాత శ్రీ పి. డానియల్ కవి నాయకులపై ప్రశంసా పద్యాలు గానం చేసి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ అప్పికట్ల జోసెఫ్ నాయకులను పరిచయం చేశారు. రాబోయే ఎన్నికలలో హరిజన క్రైస్తవులకు శాసన సభాస్థానాలు, పార్లమెంటు స్థానాలు తగినన్ని యివ్వవలసినదిగా అర్థించారు. వెనుకబడ్డ జాతిలో హరిజన క్రైస్తవులను కూడా చేర్చి ఉద్యోగ విద్యా సౌకర్యాలు చేకూర్చ వలసిందిగా అర్థించారు.

మంత్రి శ్రీ టి. రాఘవులు ప్రసంగిస్తూ చదువుకున్న క్రైస్తవులు ప్రేమతత్వాన్ని విడనాడి స్వార్థచింతనతో తమ ఉద్యోగాలు పాకులాడుతూ ప్రజాసేవ మరచి పోవటం వల్లనే తమకీనాడు ప్రాతినిధ్యం పోయిందని చదువుకున్న క్రైస్తవులు తాము మాల మాదిగలం కాదని అందరికన్నా అగ్రజాతి వారమని, తమకు ప్రత్యేక ప్రాతినిధ్యం అవసరం లేదని విజ్ఞులు యిచ్చినలేఖలో పంపుతున్నందువల్లనే ప్రస్తుత దుస్థితి సంభవించిందని హెచ్చరించారు.

—:o:—

నడిగూడెం వంతెన ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబర్ 14: నల్గొండ జిల్లాలోని నడిగూడెం వద్ద నాగార్జునసాగర్ ఎడమకాల్వపై నిర్మించిన జాతీయరహదారి వంతెనను రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెన కాన్వెటర్‌గాబాడ పని చేస్తుంది. దీనికి 1962 లో ఖర్చు సమయంలో కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో డా. కె. ఎల్. రావు ప్రసంగిస్తూ, దేశంలో నీటిపారుదల ప్రాజెక్టులో నాగార్జునసాగర్ అత్యంత పెద్దదనీ, దీనికి కేంద్రప్రభుత్వం పెట్టుబడులో ధనాన్ని ఇచ్చిందనీ వివరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాముఖ్యతను కేంద్రప్రభుత్వం పూర్తిగా గుర్తించిందనీ అభివృద్ధిపథంలో యీ ప్రాజెక్టు పట్ల దేశం దృష్టిపెట్టాలనీ, కేంద్ర మంత్రి పరిపరిగిస్తూ, యీ ప్రాజెక్టు పూర్తి కావటానికి అవసరమైన సహాయం కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలదనీ ఆశాభావాన్ని డా. రావు వెల్లడించారు.

అంతకుముందు పి. డబ్ల్యు. డి. ఆదనపు కార్యదర్శి శ్రీ జి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, యీ ప్రాజెక్టు విషయంలో డా. కె. ఎల్. రావు తీసుకుంటున్న శ్రద్ధకు జోహార్లు అర్పించారు.

చీఫ్ ఇంజినీరు శ్రీ సూర్యనారాయణ నాగార్జునసాగర్ కాల్వల గురించి వివరిక చదివారు.

(వ్వ. వి)

జెనీవా ఒప్పందం పరిధిలో వియత్నాంలో శాంతి

కామన్వెల్తుసభ విజ్ఞప్తి: పోర్చుగల్, దక్షిణాఫ్రికా విధానాల ఖండన

లండన్, సెప్టెంబరు 16 :

1954 జెనీవా ఒప్పందం పరిధిలో వియత్నాంలో ప్రజలు, శాంతియుతంగాను, బయట దేశాల ఒత్తిడికి గురికాకుండాను జీవించే పరిస్థితులను నెలకొల్పాలని కామన్వెల్తు ప్రధానుల సభ నిన్న ఇక్కడ విడుదల చేసిన తుది ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విద్వేష విధానాన్ని ఈ ప్రకటన ఖండించింది. దక్షిణాఫ్రికాలోని శ్వేతేతరులను అక్కడి ప్రభుత్వం దారుణంగా అణచివేస్తున్నదని విమర్శించింది.

పోర్చుగల్ విధానాలపట్ల విమర్శ

ఆఫ్రికాలోని తన వలస దేశాల స్వయం నిర్ణయ హక్కును అంగీకరించడానికి పోర్చుగల్ నిరాకరిస్తున్నందుకు కామన్వెల్తు ప్రధానులు తీవ్ర వివరం వ్యక్తపరిచారు.

తుది ప్రకటనలో ఇంకా ఈ క్రింది అంశాలు పేర్కొన్నారు:

1. స్టెర్లింగు విలువనుపటిష్టం చేయడం అత్యవసరమని మహాసభ గుర్తించింది.

2. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పదవిని రెండవపాంస్వీకరించబోవన్న ఉథాంట్ నిర్ణయాన్ని పునరాలోచించవలసిందిగా కామన్వెల్తు సమావేశం ఏకగ్రీవంగా కోరుతున్నది.

3. బెచువానాలాండ్, బసుటోలాండ్, బర్బాడోస్‌లు ఈ యేడాది చివరి భాగంలో స్వాతంత్ర్యాన్ని పొందిన తర్వాత కామన్వెల్తులో 26 సభ్యదేశాలతో విస్తరించబడేయాని కొత్త సభ్యులు, ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మూడు వలస దేశాలకు బ్రిటన్ స్వాతంత్ర్య ప్రదానం చేయనున్నది.

బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు త్రెంచుకున్నందువల్ల కామన్వెల్తు సభకు హాజరుకాని టాంజానియా, కామన్వెల్తు విస్తరణకు ఇదివరలే తన ఆమోదం తెలిపింది.

ట్రాన్సిస్టర్ రేడియో దొంగతనం

నేరస్తునికి సంవత్సరం జైలుశిక్ష

విజయవాడ, సెప్టెంబరు 15 : విజయవాడ రైల్వే ప్లాట్‌ఫారంమీద ట్రాన్సిస్టర్ రేడియో దొంగిలించిన నేరానికి బాబా అలియాస్ అబ్దుల్ ఖాదర్‌కు రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ పి. పుల్లయ్య ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు.

డి. 31—4—65 న ఎగువసీలేరు జూనియర్ ఇంజనీయరు శ్రీ రావి నూతల వెంకటరామయ్య విజయవాడరైల్వేప్లాట్‌ఫారంమీద ట్రాన్సిస్టర్ రేడియో తలక్రింద పెట్టుకొని నిద్రపోతుండగా ఎవరో దానిని దొంగిలించుకు పోయారు.

1966 జూన్‌నెలలో ఒక అలారం గడియారం పోయిన సందర్భంలో శ్రీ అబ్దుల్ ఖాదర్‌ను యిక్కడ అరెస్టు చేయటం జరిగింది. ట్రాన్సిస్టర్ రేడియోను తాను దొంగిలించినట్లు అతను పోలీసులవద్ద అంగీకరించాడు. ఇస్లాంపేటలోని మహమ్మద్ ఇబ్రహీం వద్ద యీ ట్రాన్సిస్టరు రేడియో దొరికింది.

విజయవాడ 4 వ నెంబరు పోలీసు డివిజన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వెంకటరత్నం యీ కేసును దర్యాప్తు చేశారు.

పోలీసుల ప్రవర్తనకు రాజమండ్రి అఖిలపక్ష సభ నిరసన

రాజమండ్రి, సెప్టెంబరు 15: హైదరాబాద్‌నుంచి ప్రత్యేక నేరపరిశోధక విభాగం వారు స్థానిక పోలీసులు, గతరాత్రి ఇక్కడ పోర్టుగేటు సమీపంలోని కిల్లీ దుకాణంవద్ద జరిగిన సంఘటనలో అనేకమందిపై చేయి చేసుకొన్నట్లు తెలియవచ్చింది.

దుకాణదారునికి, మఫ్టీలోవున్న పోలీసుకు మాటామాటా రావడంతో, దుకాణదారుని పైన పోలీసు చేయి చేసుకొన్నాడని, అతడిని నివారించడానికి ప్రయత్నించిన మరి కొందరి పౌరులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని చెప్పబడుతున్నది. ఈ సందర్భంలో ఒక వ్యక్తికి తలపై గాయం తగిలినట్లు ఆ వ్యక్తిని మరి కొందరిని దుకాణదారుని పోలీసులు వ్యానులో ఎక్కించి తీసుకొని వెళ్లినట్లు, తలపై దెబ్బ తగిలిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

ఈ సంఘటనకు బాధ్యులయినవారిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ శాసన సభ్యుడు శ్రీ పాతుల వీరభద్రరావు ప్రభృతులుముఖ్యమంత్రికి, అంతరంగిక శాఖామంత్రికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు తంతి లిచ్చారు. నేటి సాయంకాలంజరిగిన అఖిలపక్ష సమావేశంలో పోలీసులపైఖరికి తీవ్ర నిరసన తెలిపారు. (స్వ. వి.)

మీ పేరుశనగను సిబా కీటకసంహారిణులతో సంరక్షించుకోండి

డిమెక్రాన్ 100
సుమాన్ 100 ఇసి
కొసాన్
కుమాన్

సిబా ఆఫ్ ఇండియా లిమిటెడ్.
పెస్టిసైడ్స్ డివిజన్.
పోస్టు బాక్సు 479, బొంబాయి-1





డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్: వారన్ కెమికల్స్ సాంబమూర్తి రోడ్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

మెస్సర్స్: మాతా ఎన్‌టర్‌ప్రైసస్, 3—5—815 హైదర్‌గూడ, హైదరాబాద్.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 38

Applications are invited for undermentioned posts. Age as on 1.1.66 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of application with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 17th October 1966 (31st October 1966 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1 and 3 temporary but likely to be made permanent. Post at S. No. 2 permanent but appointment on temporary basis. One post at S. No. 4 permanent and two temporary. Post at S. No. 5 temporary but likely to continue indefinitely.

One post each at S. No. 4 reserved for Scheduled Castes and Scheduled Tribes candidates respectively. Post at S. No. 3 reserved for Scheduled Castes failing that for Scheduled Tribes candidates. If no such suitable candidates are available these posts are to be treated as unreserved.

**1. SI

సమితి కార్యదర్శి పదవి:

వారసుని అన్వేషణకై ఉథాంట్ విజ్ఞప్తి

పదవి కొనసాగింపుకు ఒప్పించడం నిరర్థకమని పరిశీలకుల భావన

న్యూయార్క్, సెప్టెంబరు 16 :

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పదవికి తగు వారసుని అన్వేషించేందుకు కృషి చేయవలసిందిగా సమితి సభ్యులకు ఉథాంట్ నిన్న విజ్ఞప్తి చేశారు.

సమితిలో పత్రికా విలేఖరులు తమ గౌరవార్థం నిన్న ఇక్కడి డాగ్ హామర్‌షెల్డ్ స్మారకనిధి మందిరంలో జరిపిన విందులో ప్రసంగిస్తూ, ఉథాంట్ వ్రస్తుతగానే అయినప్పటికీ, కృతనిశ్చయంతోనే పై విధంగా విజ్ఞప్తి చేశారు.

ఈ విందుకు సమితిలో సభ్యదేశాల ప్రతినిధులు, పత్రికా విలేఖరులు హాజరైనారు.

సమితి ప్రధాన కార్యదర్శి పదవిని రెండవ సారి కొనసాగించడానికి ఉథాంట్ గట్టిగా నిరాకరిస్తున్నట్లు కనిపించారు. కాని ఆయన ఈ విషయమై ఇంతవరకు ఖండితంగా చెప్పడం జరగలేదు.

అగ్రరాజ్యాలు తమ వైఖరిని మార్చుకొని పక్షంలోను, వారసునికోసం జరిగే అన్వేషణ సత్ఫలితాలు సాధించనిపక్షంలోను పదవి కొనసాగించవలసిందిగా ఉథాంట్‌ను ఒప్పించడం సాధ్యపడకపోవచ్చునని ఈ విందుకు హాజరైన కొంతమంది దౌత్య ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఉథాంట్‌ను ఒప్పించడానికి ముందు, అగ్రరాజ్యాలు వారసుని కోసం అన్వేషించడమే సముచిత చర్యగా భావిస్తున్నానని ఒక దౌత్య ప్రతినిధి పేర్కొన్నారు.

సెప్టెంబరు ఒకటవ తేదీన తాను చేసిన ప్రకటనలోని అంశాలనే ఉథాంట్ నిన్న కూడా పునరుద్ఘాటించారు. కొన్ని మాసాలుగా తీవ్రంగా ఆలోచించినమీదటే తాని నిర్ణయానికి వచ్చానన్నారు.

ఆమోదయోగ్యుడైన, తగు వారసుని కోసం అన్వేషించడానికి సమితి సభ్యదేశాలు తమ కృషి కేంద్రీకరిస్తే, సమితి ప్రయోజనాలకు దోహదపడినట్లు కాగలదని ఆయన వక్కాణించారు.

—:o:—

విజయవాడ శ్రీనగర్‌కు మంచినీటి సరఫరా

డా॥ కె. ఎల్. రావుచే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 15: ఇక్కడ సత్యనారాయణపురం రైల్వే క్వార్టర్సుకు చేరువలో ఉన్న శ్రీనగర్‌కు యీరోజు ఉదయం డా. కె. ఎల్. రావు వీధికొళాయిలకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రస్తుతం ఏర్పాట్లు ప్రకారం రైల్వే నీటి టాంకులనుండి యీ నీరు సరఫరా చేస్తారు. నాలుగు వీధి కొళాయిలు ప్రస్తుతం వేయబడ్డాయి. మొత్తం రోజుకు 3000 గాలన్ల నీరు సరఫరా చేయబడుతుంది.

అయితే యీ ఏర్పాటువల్ల శ్రీనగర్ ప్రజలు అంతగా సంతృప్తి కలుగలేదు. మొదట్లో రైల్వే నీటి టాంకును కలిపే మెయిన్పునుండి ప్రయివేటున్నతాలాబీదునుంచి 3 అంగుళాల నీటి గొట్టాలు వేయాలని సంకల్పించబడిందని మున్సిపాలిటీవారు యీ పథకాన్ని అమలు చేసేటప్పుడు మెయిన్పు నుండి 2 అంగుళాల గొట్టాలు వేసి వాటి నుండి వీధులలోకి 1 అంగుళం గొట్టాలు మాత్రమే వేశారని వివరించారు.

మొదట్లో ప్రకారం అయితే యింటికి కొళాయిలకు కూడా కనెక్షన్లు తీసుకోవానికి వీలుండేదని ఆశించారు. కాని యిప్పుడు రెండు అంగుళాల గొట్టాలు మాత్రమే వేయటంతో జలవీడనము (ప్రెషరు) తగినంతగా లేక నీరు సరిగా రాదని వచ్చిన సమస్యకి ధారగా మాత్రమే వస్తాయని అంటున్నారు.

ప్రస్తుతం రైల్వే క్వార్టర్సుకు ఉదయం 1 గంట సాయంత్రం 1 గంట మాత్రమే మంచినీరు సరఫరా అవుతున్నాయి. ఈ క్వార్టర్సులో చాలామందికి యింటికి గొట్టాలున్నాయి. కాని శ్రీనగర్ వీధి కొళాయిలకు కూడా ఉదయం 1 గంట, సాయంత్రం ఒక గంట మాత్రమే సరఫరాచేస్తే సమస్యతో ఆ గంటలో తగినంత మంచినీరు అందటం కష్టమని భావించబడుతోంది. అందువల్ల అదనంగా మరి కొన్ని గంటలు నీరు సరఫరా చేయాలని కోరారు.

అంతేకాక శ్రీనగర్ నాలుగువీధులలోను 4 వీధికొళాయిలు ఏర్పాటు చేశారు. ఈ ఈ నాలుగు కొళాయిలు క్వార్టర్సుకు చేరువలోనే ఏర్పాటు చేయబడ్డాయి. అంటే వీధికి ఒక చొప్పున మాత్రమే ఏర్పాటు చేయబడ్డాయి. ఒక్కొక్క వీధి సుమారు 2 ఫర్లాంగుదాక ఉండటంతో యిబ్బందులలో క్వార్టర్సునుండి మంచినీరు తెచ్చుకునేవారు యిప్పుడు కూడా దాదాపు క్వార్టర్సు దరకు వస్తారనటంతో అంత సౌకర్యంగా భావించటం లేదు. అందువల్ల వీధికి మరో రెండు కొళాయిలు వేయటం అవసరంగా కనిపిస్తోంది.

ఈ విషయాన్ని యీ ఉదయం డా. కె. ఎల్. రావుకు ఒక మెమొరాండంద్వారా శ్రీనగర్ వాసులు తెలియచేసుకున్నారు.

శ్రీ పోపూరి శేషగిరిరావు సమర్పించిన మెమొరాండంలో ఆ ప్రాంతానికి ఒకపోస్టాఫీసు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాలు విక్రయ కేంద్రం నెలకొల్పాలని, ఆ ప్రాంతంనుండి బ్రహ్మయ్య దరెడ్డి బ్రిడ్జి మీదుగా ఏలూరుకు బస్సులు పోయేట్లుగా సర్వీసులు నడపాలని కోరారు.

ఈ ప్రారంభోత్సవానికి రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ చోప్రా, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ రామకృష్ణయ్యగారు కూడా హాజరైనారు.

భారత ప్రభుత్వం విదేశాంగశాఖా మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ కామన్‌వెల్త్ మహాసభలో పాల్గొనడానికి లండన్ వెళ్లినప్పుడు, హార్వర్డ్ బంగ్లా భవనంలో బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్‌ను కలుసుకున్నప్పటి ఫోటో.

రాష్ట్రంలో జనసంఘ విజయావకాశాలు

శ్రీ వాజ్‌పేయి విశ్వాసము: ప్రభుత్వ విధానాలపై విమర్శ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, సెప్టెంబరు 14 : వచ్చే సాధారణ ఎన్నికలలో జనసంఘ అభ్యర్థులకు విజయము చేకూరవచ్చునని విశ్వాసము కలుగుతున్నదని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారి వాజపాయ్ మొన్న యిక్కడ అన్నారు.

శ్రీ గొంగడి రామన్న అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, జనసంఘ ముపట్ల ప్రజలు చూపుతున్న ఆదరమువల్ల తమకు అలాంటి విశ్వాసము కల్గుతున్నదని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాజస్థాన్, బీహార్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలలో తమ పార్టీకి గట్టి మద్దతువున్నదన్నారు.

శ్రీ వాజపాయి యింకా యిలా అన్నారు : "కాంగ్రెసు పరిపాలనలో ప్రజాజీవితం చెప్పుకో, తగినంతగా బాగుపడలేదు. మూడు ప్రణాళికలు అమలు జరిపి వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసినా ఆహారధాన్యోత్పత్తిని పెంచలేకపోయారు. ప్రజానీకానికి ఉద్యోగావకాశాలు కల్పించే గృహపరిశ్రమలకు స్వస్తిచెప్పి భారీ పరిశ్రమల స్థాపనకు ఉద్యమిస్తున్నారు. సహకార వ్యవసాయమువల్ల రైతులు కేవలము ఉద్యోగులుగా మారుతారు. అధికోత్పత్తికి ప్రేరణ పొందజాలరు.

విదేశాల వత్తిడివలనై రూపాయి విలువ తగ్గించినందున ఋణభారము పెరిగినది. విజ్ఞానవంతులగు ఇంజనీర్లు దేశంలో వుండగా ఎరువుల ఫ్యాక్టరీ, బిస్కత్తుల ఫ్యాక్టరీల స్థాపనకు అమెరికాతో ఒప్పందం చేసుకున్నారు.

దేశరక్షణ విషయంలో కూడా తొలినుండి తప్పు చేయుచున్నారు. చైనా టిబెట్టును ఆక్రమించకుండా నిరోధించవలసింది. అలా చేయనందున చైనా మన భూభాగాన్ని 2 వేల చదురపుమైళ్లు ఆక్రమించింది. పాకిస్తాన్ కాశ్మీర్‌లో మూడవవంతు భాగమును ఆక్రమించింది. ఆ ప్రాంతమును విడిపించుకొనక పోవుటేగాక, మనము యుద్ధంలో ఆక్రమించిన ప్రాంతమును కూడా వారి పరమొనర్చాము. ఇది మన అశక్తతకు నిదర్శనము. చైనా అణు బాంబులు నిర్మించి బెదిరిస్తున్న ఐక్యరాజ్య సమితిలో దానికి స్థానమిప్పించుటకు ప్రయత్నిస్తుండటం సిగ్గుచేటు.

ధాన్యవ్యాపారము ప్రభుత్వమే తీసుకొని, కంట్రోళ్లు విధించి, స్వేచ్ఛా వ్యాపారాన్ని అణగద్రొక్కి దొంగరవాణా, బ్లాక్‌మార్కెటింగ్, అంధగోడితనము మొదలగునవి ప్రబలుటకు కారకులైనారు.

ప్రణాళిక రచనావద్దతి మారాలి. అవసరమగు రాజీలకు దిగరాదు.

అంతకుముందు రాష్ట్ర జనసంఘ కార్యదర్శి శ్రీ వి. ఎల్. ఎన్. వెంకటసుబ్బయ్య శ్రీ వాజపాయిని పరిచయం చేశారు.

జనసంఘంవారు సేకరించిన రు.3001ల నిధిని శ్రీ వాజపాయికి సమర్పించారు.

ఆర్. టి. సి. జాతీయ కార్మికుల సమ్మె

అక్టోబర్ 1వ తేదీ నుంచి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 15: గుంటూరు డివిజన్ ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం మొన్న రాత్రి ఇక్కడ జరిగింది. నిజాముద్దీన్ అవార్డు ప్రకారం 1—1-1964 వ తేదీ లగాయతు ఇండ్ల అద్దె చెల్లింపును అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ విఫలమయినట్లయితే అక్టోబర్ 1వ తేదీనుంచి గుంటూరు, ఏలూరు, బందరు కర్నూలులలో సమ్మె చేయాలని కేంద్ర సంఘం తీసుకొన్న నిర్ణయాన్ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

రాష్ట్రసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు సంఘం కార్యకలాపాలను సమీక్షించారు.

రాష్ట్రసంఘం కార్యదర్శులు శ్రీ కె. వి. ఆర్. కె. మాలవ్య, శ్రీ కె. ఎస్. ఆర్. కె. ప్రసాద్‌గారలు కూడా ప్రసంగించారు. శ్రీ డి. రాధాకృష్ణమూర్తిని డివిజనల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గుంటూరు డిపో కార్యదర్శి శ్రీ యు. ఎస్. ఎస్. మూర్తి సంస్థ విఫలమయినట్లయితే అక్టోబర్ 1వ తేదీన సమర్పణ చేశారు.

అక్టోబర్ ఆఖరివారంలో ఆంధ్రప్రదేశ్ బంద్ ఏర్పాటు

ఈనెల 26న కార్యక్రమం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16: వివిధ రాజకీయ పక్షాల, కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ నెల 26 న సమావేశమై అక్టోబర్ ఆఖరువారంలో 'ఆంధ్రప్రదేశ్ బంద్'ను నిర్వహించడానికి కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు.

ప్రతిపక్షాలకుచెందిన 22 మంది ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై హైదరాబాద్ బంద్‌ను ఏర్పాటు చేయాలన్న హైదరాబాద్ కార్యాచరణ సంఘం నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సమావేశంలో అతివాద, మితవాద కమ్యూనిస్టుపార్టీలు, ఎస్. ఎస్. పి., రిపబ్లికన్ పార్టీ, హిందూజన్దార్ పంచాయత్, కమ్యూనిస్టు అధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం, రాష్ట్ర కమ్యూనిస్టు యూనిటీ సెంటర్, ప్రదేశ్ కిసాన్‌సభ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక కార్మిక సంఘాల ప్రతినిధులు, శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

టిబెట్‌లో కూడా సాంస్కృతిక విప్లవం

న్యూచైనా వార్తాసంస్థ ప్రకటన

పెకింగ్, సెప్టెంబరు 16: చైనాలోని సాంస్కృతిక విప్లవం టిబెట్‌కు కూడా వ్యాపించి "పాత సమాజపు కుళ్ళు" పని కడిగి వేస్తున్నదని న్యూ చైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

లాసా నగర వీధులు, చౌకీలపేర్లు మార్చబడుతున్నాయనీ, చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు మావో చిత్రపటాలు నగరం చుట్టూలా అవతరిస్తున్నవనీ, జనాభాలో గణమంది మావో రచనలు అధ్యయనం చేస్తున్నారనీ సమాచారా వార్తాసంస్థ పేర్కొన్నది.

మద్రాసు, సెప్టెంబరు 16: సుప్రసిద్ధ హరికథ నాయకుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ వి. పరమేశ్వరన్ గుండెపోటువల్ల నిన్న యిక్కడ మరణించారు. ఆయన వయసు 52 సంవత్సరాలు.

జాతీయ పరిశ్రమకు లైసెన్స్‌మినహాయింపు

త్వరలో కేంద్రంనిర్ణయం: సంజీవయ్య వెల్లడి

మద్రాసు, సెప్టెంబర్ 16 :

లైసెన్సుల మినహాయింపు జాబితాలో చేర్చబడే కొత్త పరిశ్రమలలో జౌళి పరిశ్రమకూడా వుంటుందని, ఈ నిర్ణయం కోసం కొత్త జాబితాపై త్వరలోనే మంత్రివర్గం చర్చలు జరుపుతుందని, కేంద్రపారిశ్రామికమంత్రి శ్రీ డి సంజీవయ్య నిన్న యిక్కడ వెల్లడించారు.

13 పరిశ్రమలకు తనవరకే లైసెన్సుల మినహాయింపు యివ్వబడింది.

దిగుమతుల నిబంధనల సడలింపువల్ల పారిశ్రామికోత్పత్తి పెరుగుతుందని ఆశిస్తున్నామని శ్రీ సంజీవయ్య చెప్పారు. ప్రధాన పరిశ్రమలుగా ప్రకటితమైన 59 పరిశ్రమలకు దిగుమతి అయిన ముడిపదార్థాలు, విడిభాగాలు కావలసినమేరకు పూర్తిగా లభిస్తవని ఆయన వెల్లడించారు.

అటో మొబైల్ పరిశ్రమ భవిష్యత్తుపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏడాదికి 50 వేల కార్లు ఉత్పత్తి నాలుగవ ప్రణాళిక లక్ష్యమని, ప్రస్తుతంవున్న కర్మాగారాలు ఏడాదికి సుమారు 25 వేల కార్లు ఉత్పత్తి చేయగలవని ఆయన చెప్పారు.

ప్రస్తుతంవున్న కర్మాగారాలను విస్తరింపజేసి ఈ లక్ష్యాన్ని సాధించాలి, లేక కొత్త కర్మాగారాలు స్థాపించాలో ప్రణాళికలో స్పష్టం చేయటం జరగలేదని శ్రీ సంజీవయ్య వివరించారు. కొత్త కర్మాగారం స్థాపించాలని నిర్ణయం జరిగితే, ప్రభుత్వరంగానికి ప్రాధాన్యం యివ్వబడుతుందనీ, అలా కాకపోతే కార్ల ఉత్పత్తికి లైసెన్సుయివ్వవలసిందని వైస్రూరు ముఖ్యమంత్రి,వైస్రూరు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌వంటివారు చేసిన విజ్ఞప్తులకు ప్రాధాన్యం యివ్వబడుతుందని ఆయనపేర్కొన్నారు.

పూర్తిగా దేశీయమైన పరికరాలతో కారు తయారు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే, ప్రభుత్వం ఎంతో హర్షిస్తుందని శ్రీ సంజీవయ్య అన్నారు.

క్రీడారంగం:

ఐ. ఎఫ్. ఎ. పుట్‌బాల్ పోటీలు

కలకత్తా, సెప్టెంబర్ 15 : ఐ. ఎఫ్. ఎ. పుట్‌బాల్‌పోటీ క్వార్టర్ ఫైనల్స్‌లో తూర్పుబెంగాల్ జట్టు మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టును 1—0 గోలుల తేడాతో వోడించింది. తూర్పుబెంగాల్ జట్టులోని ఇన్‌సైడ్ రైట్ రతిష్‌దాస్ ఆట ద్వితీయార్థంలో 31 వ నిమిషంలో ఈ గోలు చేశాడు.

అంతర్ రాష్ట్ర బాడ్మింటన్ పోటీలు

మద్రాసు, సెప్టెంబర్ 15 : అంతర్ రాష్ట్ర బాడ్మింటన్ (టీమ్) ఛాంపియన్‌షిప్ పోటీలో నేడు మైసూరు జట్టు ఆంధ్రప్రదేశ్‌ను 5—0 పాయింట్లతో వోడించి దక్షిణ మండలం ఫైనల్స్‌కు చేరుకున్నది.

హైదరాబాద్‌లో పుట్‌బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్, సెప్టెంబర్ 15 : అఖిల భారత పుట్‌బాల్ సమాఖ్యవారి ప్రీ—ఆసియన్ గేమ్స్ పుట్‌బాల్ శిక్షణ శిబిరం నేడిక్కడ పోలీసు స్టేడియంలో ప్రారంభమైనది. మద్రాసు, మైసూరు, కేరళ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, సర్వీసెసు, రైల్వేలకు చెందిన ఆటగాళ్లు దీనిలో పాల్గొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ పుట్‌బాల్ సంఘం ఈ శిబిరాన్ని నిర్వహిస్తోంది.

పాఠశాల విద్యార్థుల జాతీయ ఆటల పోటీలు

మద్రాసు, సెప్టెంబర్ 15 : మద్రాసులో అక్టోబర్ 16 నుంచి 20 వరకు జరిగే పాఠశాల విద్యార్థుల జాతీయ ఆటల పోటీలో 18 రాష్ట్రాలకుచెందిన వెయ్యిమంది బాలబాలికలు పాల్గొనగలరని భావిస్తున్నట్టు భారత పాఠశాల విద్యార్థుల క్రీడాసమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. సి. దాస్ తెలియజేశారు.

లోగడ 1964 అక్టోబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయపుర్‌లో ఈ పోటీలు జరిగాయి. 1965 లో శ్రీనగర్‌లో జరుపదలచిన పోటీ భారత్—పాకిస్తాన్ సంఘర్షణ సందర్భంగా రద్దు చేశారు.

అస్సాం, మణిపుర్, బెంగాల్, త్రిపుర, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, పుదుచ్చేరి, గోవా కుచెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటారు.

అంకారా, సెప్టెంబరు 15 : టర్కీ దేశపు మాజీ అధినేత జనరల్ ఎమాల్‌గుర్సెల్ తన 71 ఏట మరణించారు.

నేడే విడుదల
17-9-66
గగుర్పాటు గల్గించే ఉత్కంఠ దృశ్యకావ్యములు
గల మరపురాని చిత్రరాజము.

ఠాకూర్ జర్నైల్ సింగ్

విభిన్న పాత్రల మనోహర చిత్రణలో
దారాసింగ్ & షేక్ ముక్తార్
ఇంకా
హెలెన్, జయంత్, కమల్‌మెహ్రా, ఇందిరా, టున్‌టున్
దర్శకత్వం : మహమద్ హుసేన్
సంగీతం : గణేష్

శ్రీనివాస విజయవాడ; వెంకటేశ్వర గుంటూరు
ఎస్ కె లక్ష్మి విజయనగరం; న్యూటాకీస్ నెల్లూరు
రోజూ 3 ఆటలు — ఆదివారం 4 ఆటలు
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జాస్మిన్స్ విడుదల SASI

మీకు అవసరమైన శక్తినంతా ఒకే ఒక స్పూన్‌తో పొందవచ్చును ..
కోకో మాల్ట్‌టిన్
శక్తిని పుష్టిని యిచ్చే ఆదరణ ఆహారి పానీయము
ఇందులో నిండ మిగిడ పాలు, కోకో మేలు జాతి బార్లీ మాల్ట్ మరియు గూకోస్ నేర్పుతో కలుపబడినందున, కోకోమాల్ట్‌టిన్ మీకు అనేక కండరములు, బలమైన లోమికల పెంచుటకు, జవసత్వములు వృద్ధిచేయుటకు కావలసిన (ప్రొటీన్), కార్బొహైడ్రేట్స్, ఖనిజ లవణములను కల్గుంది కోకో మాల్ట్‌టిన్‌నందు ఎ, బి, బి-2 మరియు డి విటమిన్‌ల నిండుగా కలిసి మిమ్ము హుషారుగా, తాజాగా ఉంచును ఆరోగ్యంగావున్నా, జబ్బుగావున్నా, వయసులోనివారికి కూడ వారికి, పుష్టి నిచ్చే ఆదర్శపోషణం. కోకోమాల్ట్‌టిన్ అలసిన నరములకు బలమునిస్తూ రాత్రంతా నిద్రకుముందు పుచ్చుకొంటే గాఢనిద్ర పోవచ్చును.
కోకో మాల్ట్‌టిన్ లేబరేటరీస్
ప్రొప్రయిటర్లు ట్రేడ్ లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్,
46, పూసా రోడ్ న్యూఢిల్లీ 5. ఫోన్ 52835
TL—NP—32
సోల్ ఏజెంట్స్ : మద్రాసు : 76, ఎల్లీస్ రోడ్, మౌంట్‌రోడ్, మద్రాసు—2
ఫోన్ ; 85982, తంతి : SOUTHLAND
ఆంధ్ర : 142A/16, సెండర్‌ఘాస్ట్ రోడ్డు, సికింద్రాబాద్. ఫోన్ :73491

చలిగాలి మీ వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముక్కు లోపలి చర్మంలోని వ్యాధి నిరోధకాలన్నీ నీరసించి పోతాయి. సాధారణ జలుబులకు మూలకారణ మనబడే విషక్రిములు నాశికా నిరోధకాలను దాటి ముక్కు లోపలి చర్మాన్ని ప్రకోపింపజేసి శ్లేష్మ ద్రవాన్ని ఎక్కువగా జనింపజేయడంవల్ల ముక్కు ఓడుతూ ఉంటుంది.

కాని మీకు బాధపడవలసిందేనా ?

సాధారణ జలుబు లకు నివారణ ఇంకా కనిపెట్టలేదు. కనీసం మీకు చేయగలిగిందేమంటే చలిగాలి తగలకుండా పెద్దని దుస్తులు వేసుకొని జలుబును ఎక్కువచేసే దుమ్ము,చలిగాలి తగలకుండా పూర్తిగా విశ్రమించడమే. ఏది ఎలాఉన్నా, పరిశోధన జలుబు ఉన్నప్పటికీ, ముక్కు దిబ్బడను పోగొట్టుకోవచ్చు.

నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ త్వరగా గుణాన్నిచ్చే 'నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్' ముక్కు దిబ్బడను అమోఘంగా పరిహరించే మందుల నన్నిటిని కలిపి తయారు చేయబడినది. ముక్కు దిబ్బడ తగ్గిపోయి హాయిగా గాలిని శ్వాసింపజేసి ప్రకోపించిన నాసికా ద్వారాలలోని చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అప్పుడప్పుడు అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్‌లోని శక్తివంతమైన మందులను పీల్చడంవల్ల హాయిగా ఉంటుంది. సరియైన జాగ్రత్త తీసుకుంటే జలుబు తగ్గిపోతుంది.

చలికాలం తమకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ అవసరానికి అందుబాటుగా ఉంచండి.
అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ —శీఘ్రంగా గుణాన్ని కలిగించే నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

AMRUTANJAN INHALER

AMT/AM/U 1000

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada 3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5007, 5240